సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 28, నవంబర్ 2024 | 8 పేజీలు

## సమాజానికి చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



7లో

## కల్లూరు ఎస్సైగా తోట నాగరాజు



కల్లూరు సూర్య న్యూస్( నవంబర్ 27) : కల్లూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన తోట నాగరాజు. కల్లూరులో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ షాకీర్ మైబాద్ కు బదిలీ అవ్వగా, సత్తుపల్లి విధులు నిర్వహిస్తున్న తోట నాగరాజును కల్లూరు కు బదిలీ చేశారు. ఆయన బుధవారం కల్లూరు ఎస్సై గా బాధ్యతలు చేపట్టారు.



# ఆఫీసర్స్ బీ అలర్ట్..!

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
- కొత్తగూడెం జిల్లా అధికారులకు మంత్రి పొంగులేటి స్వీట్ వార్నింగ్ ...!
- పలు శాఖల అధికారుల పనితీరు పై ఫిర్యాదులొస్తున్నాయ్
- పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిక
- సీఎస్ఆర్ నిధులు నిర్వీర్యం కాకుండా సీపీవో బాధ్యతయుతంగా వ్యవహరించాలి
- పంచాయతీ సెక్రటరీలపై డీపీవో, ఎమ్మార్వోలపై ఆర్డీవో పర్యవేక్షణ తప్పనిసరి
- అన్ని శాఖల అధికారులను అడిషనల్ కలెక్టర్ సమన్వయం చేసుకోవాలి
- జిల్లా అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారులపై ఫైర్ అయ్యారు. కొత్తగూడెం జిల్లా పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై వేటు తప్పదని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయన్నారు. పలు శాఖల అధికారులపై ఫిర్యాదులొస్తున్నాయని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...
సీఎస్ఆర్ ద్వారా వచ్చే నిధులు నిర్వీర్యం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చింద వాటిని మంచి పనులకు వినియోగించాలని లేకపోతే శాఖపరమైన చర్యలుంటాయని సీపీవోను హెచ్చరించారు.

వివరాలు 2లో..



## వైద్యం వికటించి బాలింత మృతి

బంధువులతో సెటిల్మెంట్



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ : వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన హేమలత అనే గర్భిణి వైద్యం వికటించి మృతి చెందింది. గర్భిణీ కి పురిటి నోప్పులు రావటంతో బంధువులు సత్తుపల్లి లోని లలితకుమారి ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు.సిజిరియన్ చేసి డెలివరీ చేశారు.సిజిరియన్ సమయంలో ఇచ్చిన అనస్థీషియా వలన డెలివరీ అనంతరం అపస్మారక స్థితిలోకి వెళ్ళటంతో ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు.

2లో



## రోడ్డు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

7లో

## "మిత్తి" మీరుతుంది

- ఏజెన్సీలో చట్ట విరుద్ధంగా వడ్డీ వ్యాపారం
- అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్న వ్యాపారులు
- ఎటువంటి అనుమతులు లేకుండానే వ్యాపారం
- చిరు వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలే టార్గెట్
- స్థానికేతరులను బూచిగా చూపి దందా చేస్తున్న స్థానికులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం



2లో

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో అక్రమ వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. మధ్యతరగతి ప్రజలు, చిరు వ్యాపారులే టార్గెట్ గా చేసుకుని రోజువారీ, వారంవారీ ఫైనాన్స్ దందా నడుపుతూ అధిక వడ్డీలతో నడ్డి విరుస్తున్నారు. గతంలో ఆంధ్రా నుండి వచ్చిన వ్యాపారులు ఫైనాన్స్ వ్యాపారం నడపగా వారిని చూసి కొందరు స్థానికులు వడ్డీ వ్యాపారుల అవతారమెత్తి అవసరార్థుల దగ్గర అధిక వడ్డీలు గుంజుతున్నారు.



6లో

## నేలకొండపల్లి మండల కేంద్రంలో దారుణం...!

దంపతుల హత్య చేసిన దుండగులు

## పోటు ప్రసాద్'కు సిపిఐ భద్రాద్రి జిల్లా సమితి ఘన నివాళి

- కన్నీరుపెట్టిన కూనంనేని
- శోకసంద్రంలో సిపిఐ శ్రేణులు
- 29న ఖమ్మంలో ప్రసాద్ అంత్యక్రియలు



2లో

# ఆఫీసర్స్ బీ అలర్ట్...!

మొదటి పేజీ తరువాయి

ఆయా ప్రాంతాల్లో జరిగే రోడ్డు అభివృద్ధి పనులకు అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను అలస్యం లేకుండా పొంది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈఈలకు సూచించారు. గ్రామాల్లో పనిచేసే వంచాయతీ సెక్రటరీలు నివాసం ఓ చోట విధులు మరో చోట నిర్వహిస్తుండటంతో ఆయా గ్రామాల్లో వారికి పట్టు ఉండటం లేదని వెంటనే ఆయా గ్రామాల సెక్రటరీలు వారు పనిచేస్తున్న గ్రామాలకు నివాసం మారాలని సూచించారు. వారిపై డీపీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధిలైట్లు, మంచినీరు ఇతరత్రా సమస్యలేవీ లేకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో ఎమ్మార్వోలపై వరుస ఫిర్యాదులందుతున్నాయని తెలిపారు. ఎమ్మార్వోలను పర్యవేక్షించే బాధ్యత ఆర్ డీ వో లదేనని సూచించారు. వారి పనితీరు ఎప్పటికప్పుడు తనకు అప్ డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. వాటి ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో మెరుగైన పనితీరు కోసం ఒక్కరికే రూ.50లక్షల ఆ పై టెండర్లు ఇవ్వాలన్నారు. తద్వారా అతని పై ఒత్తిడి పెంచి పనిని త్వరగా పూర్తి చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఆకస్మిక తనిఖీ చేస్తానని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వరిపాలన సజావుగా సాగేందుకు లోకల్ బాడీస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకోని విధులు నిర్వర్తించాలన్నారు.

# వైద్యం వికటించి బాలింత మృతి




మొదటి పేజీ తరువాయి

ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బాలింత హేమలత మృతి చెందింది.

**సెటిల్మెంట్లు షరా మామూలే... :** అయితే అనస్థీషియా డోస్ ఎక్కువ కావడం వల్లనే బాలింత చనిపోయిందని బంధువులకు తెలియటంతో మృత దేహంతో ఖమ్మం నుండి అంబులెన్స్ లో సత్తుపల్లి ప్రైవేటు హాస్పిటల్ కు వస్తుండగా దారి మధ్యలోనే కిష్టారం వద్ద ప్రైవేటు హాస్పిటల్ కు సంబందించిన బంధువులు , నాయకులు అంబులెన్స్ ఆపి సెటిల్మెంట్ కు తెర లేపారు..కిష్టారం అటవీ ప్రాంతం సమీపంలో అంబులెన్స్ లో మృతదేహన్ని ఉంచి సెటిల్మెంట్ కు దిగారు.అయితే ఆరు రోజుల బిడ్డను పక్కన ఉంచి తల్లి మృతికి సెటిల్మెంట్ చేస్తున్నారంటూ బందువులు రోదన పలువురిని కలిచి వేశాయి...అయితే సత్తుపల్లి లో ప్రైవేటు ఆసుపత్రుల దందా షరా మాములుగా మారింది.వైద్యం వికటించి ఎవ్వరైనా మృతి చెందింతే సెకన్ల వ్యవధిలో అక్కడికి కొంతమంది సెటిల్మెంట్ నాయకులు చేరుకొని బయటి విషయం పొక్కకుండా సెటిల్మెంట్ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు..గత రెండు మూడు నెలల వ్యవధిలో సత్తుపల్లి ప్రైవేటు హాస్పిటలల్లో నలుగురికిపైగా వైద్యం వికటించి మృతి చెందారు.వీటినంటిని సత్తుపల్లి ప్రైవేటు డాక్టర్ల సిండికేట్ , రాజకీయ నాయకులు కలిసి సెటిల్మెంట్ చేసి బాధితులకు కొంత పరిహారం ఇచ్చి మిగతావి జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు ఆస్పత్రులపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# పోటు ప్రసాద్'కు సిపిఐ భద్రాద్రి జిల్లా సమితి ఘన నివాళి



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ (63) ఖమ్మంలో గుండెపోటుతో బుధవారం ఉదయం మృతిచెందారు. మృతదేహాన్ని పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్ధం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్ భవన్'లో ఉంచారు. మృతదేహాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళులర్పించారు, ప్రసాద్ మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, ఎస్ డి సలీం, సారెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, మైనార్టీ సంఘం నాయకులు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి తదితరులు మృతదేహాన్ని సందర్శించిఘన నివాళులర్పించారు. విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా, ఏఐటీయూసీ నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీకి, ప్రజా సంఘాలకు యెనలేని సేవలందించిన మచ్చలేని నాయకుడు పోటు ప్రసాద్ అని, అయన ఆకస్మిక మృతి తీవ్ర ద్రిగ్భాంతికి గురిచేంసిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 29న ఖమ్మంలో జరిగే అంత్యక్రియలకు పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు తరలిరావాలని కోరారు.

# "మిత్తి" మీరుతుంది

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రా నుండి వచ్చే వ్యాపారులు వారానికి ఒకసారి వస్తుంటే స్థానికంగా వ్యాపారం చేస్తున్నవారు రోజువారీ ఫైనాన్స్ దందా నిర్వహిస్తున్నారు. పదివేల రూపాయలు అప్పుగా తీసుకుంటే పన్నెండు వారాల్లో వారానికి వెయ్యి చొప్పున రూ 12వేలు కట్టవలసి ఉంటుంది. బ్యాంకు వారు వందకు రూ 2 ల ధర్మవడ్డీ తీసుకుంటుంటే ఈ అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహించే వారు మాత్రం రూ 10 నుండి రూ 14 ల వడ్డీ తీసుకుంటున్నారని సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి, అనపర్తి ఏరియాల నుంచి వచ్చి చర్ల మండలంలో ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించే వారికి ఏమాత్రం తీసిపోకుండా స్థానికులు లక్షల రూపాయలు వడ్డీకి తిప్పుతూ పేదల నడ్డి విరుస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వడ్డీ వ్యాపారం చేయడానికి చట్టపరంగా ఎటువంటి అనుమతులు ఉండవు కానీ వీరు మాత్రం తమను ఎవరేం చేయలేరనే ధీమాతో దర్జాగా వ్యాపారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోనే సుమారు ఇరవై మంది వరకూ రోజువారీ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నారు. కొందరైతే తాము ఇంతవరకూ చేస్తున్న వ్యాపారం పక్కనపెట్టి మరీ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నారంటే ఈ దందా వారికి ఎంత లాభసాటిగా ఉందో అర్ధమవుతుంది. మండల కేంద్రంలో ఫ్యాన్సీ దుకాణాలు, పండ్ల వ్యాపారులు, ఎటువంటి అనుమతులు లేకుండా లక్షల రూపాయల నగదు వడ్డీలకు ఇస్తూ జనాలను జలగల్లా పీడిస్తూన్నారు. ఈ తతంగమంతా తెలిసి కూడా చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ అధికారులు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ ఫైనాన్స్ దందాను అరికట్టాలి

### పాయం సత్యనారాయణ... (గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు)



చర్ల మండలంలో చట్ట విరుద్ధంగా వడ్డీ వ్యాపారం నిర్వహించే వారిపై ఏజెన్సీ చట్టాలకు లోబడి చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీలో జీరో ఫైనాన్స్ వ్యాపారం నిషిద్ధం. అయినప్పటికీ కొందరు అత్యాశాపరులు వడ్డీ వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారు. ఈ దందాను అరికట్టకపోతే ఉద్యమాలు తప్పవు.

# రైతు సమస్యలకు న్యాయవ్యవస్థ ద్వారా సరియైన పరిష్కారం లభిస్తుంది




## రైతు న్యాయ చైతన్య సదస్సులో న్యాయమూర్తి సూరిరెడ్డి

**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –** రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు న్యాయ వ్యవస్థ ద్వారా సరియైన పరిష్కారం లభిస్తుందని మణుగూరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సూరిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలో మల్లెల మడుగుల గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో రైతు న్యాయ చైతన్య సదస్సులో అవగాహన సదస్సులో ఏడిఈ తాతారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ సూరిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధానంగా రైతులు పండించే పంటకి విత్తనాలను నాణ్యమైన వాటిని ఎంచుకోవాలని, వాటితోపాటు రైతు ఉపయోగించే పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ బ్రాండెడ్ కంపెనీలను ఉపయోగించాలని కొనుగోలు చేసిన షాపు నుండి తప్పనిసరిగా రైతు రసీదులు తీసుకోవాలన్నారు. నాణ్యత లోపాల వల్ల రైతుకి సరైన దిగుబడి లేకపోయినా పూర్తి ఆధారాలతో న్యాయస్థాన్ని ఆశ్రయిస్తే వారికి నష్టపరిహారం వర్తిస్తుందని ఆయన అన్నారు. అనంతరం రైతులు అడిగిన 190 భూములకు పట్టాలు మంజూరు చేయడం లేదని, అలానే వారసత్వం వర్తింపజేయడం లేదని వారు తెలియజేయడంతో వాటికి సరైన ఆధారాలుంటే న్యాయ సలహా సేవా కేంద్రం ద్వారా పరిష్కరించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్, అడ్వకేట్స్ బృందం, వ్యవసాయ శాఖ ఏడిఈ తాతారావు, సిఐ గూడ అశోక్‌రెడ్డి, ఏఈఓ సాయిసంతన్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కపటం సురేష్, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, రైతులు రాగం మల్లయ్య, బిక్కసాని సత్యనారాయణ. ఆవుల రవి, పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై కరపత్రాలు విడుదల

## టియుసిఐ కార్యదర్శిసంజీవరెడ్డి



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని, పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ,టియుసిఐ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి పి. సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి ఆందోళన పిలుపులో భాగంగా మణుగూరు లోని వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల అడ్డాల వద్ద కరపత్రాల ఆవిష్కరణ చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమ్ము ,ధూళీ లో పర్మినెంట్ కార్మికుల తో సమానంగా పనిచేస్తున్నప్పటికీ కాంట్రాక్టు కార్మికులకు సరైన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక కాంట్రాక్ట్ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కాంట్రాక్టు కార్మికులు అనారోగ్యం వలన కానీ, ఇతర ముఖ్యమైన పనుల వల్ల కానీ కాంట్రాక్ట్ కార్మికులు విధులకు హాజరు కాకపోతే పెనాల్టీలు విధిస్తున్నారు అన్నారు ఇది సరైనది కాదన్నారు. నర్సరీ లాంటి కొన్ని విభాగాలలో కనీస వేతనాలు, ఇతర చట్టబద్ధ హక్కులు ,సౌకర్యాలు నేటికీ అమలు కావడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతుంటే గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ 5000 లు చెల్లించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా వేతనాల పెంపుదల విషయంలో కూడా దృష్టి పెట్టాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కుల సౌకర్యాలు అమలుగాన్ డిపార్ట్మెంట్లో అమలు చేయాలని ప్రభుత్వాన్ని ,సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్. ప్రసాద్, సతీష్, జానయ్య, దేవి కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి








## డిఎస్పీ సతీష్ కుమార్

### పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుందన్నారు.చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని,అందుమూలంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు,కళ్ళపరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు, రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఇటీవల జిల్లాలో కొంతమంది పోలీస్ అధికారులు సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని తమ దృష్టికి వచ్చి సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. మొత్తం 120 మంది సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ వినయ్ కుమార్,ఎస్సైలు సుమన్,సురేష్, రాజశేఖర్,రాజేష్,యాయతి రాజు,జీవన్ రాజు,అశ్వారావుపేట సీఐ కరుణాకర్,వైద్య నిపుణులు ముక్కంటేశ్వర రావు, యుగంధర్ రెడ్డి,కోరా, పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇందిరమ్మ ఇళ్లు, జీవో నెంబర్ 76 లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఆర్డీవోలు, తహానిల్దారులుతో ప్రజావాణిలో వచ్చిన భూమి ఫిర్యాదులు, జీవో నెంబర్ 76, పోడు భూముల సమస్య, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై త్వరితగతిన నివేదికలు అందించాలని, సమస్యలతో కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి కాకుండా తగిన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 76 ప్రకారం వచ్చిన దరఖాస్తులను తాహసిల్దారులు అందరూ తమ పరిధిలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన, ఇంకా పరిశీలన చేయవలసినవి, పరిశీలన అనంతరం తిరస్కరించిన దరఖాస్తులు, డిమాండ్ నోటీస్ జారీ చేసిన దరఖాస్తులు, చెల్లింపులు పూర్తిచేసిన దరఖాస్తులు మొత్తం పూర్తి వివరాలతో కూడిన నివేదికలను అందించాలని ఆదేశించారు. జీవో నెంబర్ 76 ప్రకారం 2014 ముందు ఉన్న ధ్రువీకరణ పత్రాలు తప్పకుండా దరఖాస్తుకు జతపరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. తహసిల్దార్లు తమ పరిధిలోని పోడు భూమి సమస్యలకు సంబంధించి ఎవరైతే దరఖాస్తు చేసుకొని వివిధ కారణాల వల్ల మంజూరు అయి ఉండి పట్టా పాస్ పుస్తకం జారీ అవ్వలేదో వారి వివరాలకు సంబంధించి నివేదికలను అందించాలని, తద్వారా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తామని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 323 ఇందిరమ్మ ఇళ్ళు అందుబాటులో ఉన్నాయని, వాటికి గాను లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆయన అన్నారు. లబ్ధిదారులు ఎంపికకు గాను తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పేద కుటుంబాలను గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు, పేద కుటుంబాలు నివసించే కాలనీలో సందర్శించి పేదలను గుర్తించాలన్నారు. రానున్న మూడు రోజుల్లో పేద కుటుంబాలను గుర్తించి నివేదికలో అందించాలని, నివేదికలను అనుసరించి ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి అందరి సమక్షంలో లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరాలు సేకరించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారుల ఎంపిక తుది జాబితా సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఎటువంటి అవకతవకలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# పాఠశాల నిర్వహణలో సమయ పాలన పాటించాలి





## ఉపాధ్యాయులకు ఎంఇఓ ప్రసాదరావు సూచన

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు సూచించారు. స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం ఎంఈఓ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పిఎఫ్ ఎంఎస్ పాస్‌వార్డ్ ప్రధానోపాధ్యాయుల వద్దనే ఉండాలని ఎవరికి ఇవ్వరాదని అన్నారు. డిసెంబర్ ఒకటో తారీకు లోపుగా యుడైస్‌లో ఆధార్ నెంబర్ లేని విద్యార్థుల ఆధార్‌లను నమోదు చేయాలని ప్రతిరోజు 10:30 కల్లా విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని ఎండిఎం యాప్ లో హాజరు నమోదు చేయాలని అన్నారు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ ఎండీఎం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆసత్వం వహించరాదని వర్క్ బుక్ లలో కరెక్షన్స్ చేయాలని అన్నారు. విద్యార్థుల సామర్ధ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి షాహినా బేగం, వెంకయ్య, వీరేశ్వర రావు తదితరులు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి ఆర్ పి లు మండల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన.. ప్రజా వ్యతిరేక పాలన

- ప్రజలను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...
- కెసిఆర్ పై రేవంత్ రెడ్డికి కక్ష సాధింపు తగదు..
- బిఆర్ఎస్ పార్టి కి కేసులు జైలు, కొత్తవి కావు...
- ప్రజలసమస్యలపై నిరంతరం పోరాడేది టిఆర్ ఎస్సే...
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు..
- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..








**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)–** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేక పాలనని, ప్రజలను గాలికి వదిలేసి ఆగమాగం చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అన్నారు. భద్రాచలంపట్టణం లోఉన్న గుప్తా ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశమునకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా స్థానిక బ్రిడ్జి సెంటర్ నుండి సమావేశం జరిగే గుప్తా ఫంక్షన్ హాల్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ఈ నేపథ్యంలో అంబేద్కర్ సెంటర్ లో ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రేగాకాంతారావు పూలమాలవేసి ఘనముగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆగమవుతున్నారన్నారు. రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి కెసిఆర్ కుటుంబం పై కక్ష సాధింపు చర్యగా రేవంత్ రెడ్డి వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని,బారాసా కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని ఆయన జోష్యం చెప్పారు.అనంతరం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి, ప్రజా సంక్షేమ అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన పార్టి బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నెరవేర్చలేని హామీల తో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిందని, రైతాంగాన్నికి, మధ్యతరగతి ప్రజలకు నెరవేర్చలేని హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాడని విమర్శించారు. ప్రజా సమస్యలపై బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పోరాటానికి సిద్ధంగా ఉండాలని ప్రజల సమస్యలే ఏజండగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో భవిష్యత్తులో భద్రాద్రి గడ్డపై ఎగిరేది గులాబీ జెండా అని గ్రామాల్లో పట్టణాల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికుల ముందుండి పనిచేయాలని ఆయన సూచించారు.స్థానిక ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలు గెలిచే విధంగా కార్యకర్తలు పార్టీ గెలుపుకై పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి, వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు, చర్ల మండల కన్వీనర్ కో కన్వీనర్ దొడ్డి తాతారావు, అయినవోలు పవన్ కుమార్, దుమ్ముగూడెం మండల కన్వీనర్ కో కన్వీనర్ కనితి రాముడు, ఎండి జానీ పాషా, భద్రాచలం మండలం సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజ, లక్ష్మి, కెవి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ ఆలయాన్ని డిప్యూటీ కమీషనర్ తనిఖీ

## -ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్27)మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయాన్ని దేవదాయశాఖ డిప్యూటీ కమీషనర్ టీ.శ్రీకాంత్‌రావు బుధవారం తనిఖీ చేసారు.డీటీ దేవాలయ ప్రాంగణం కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు.జాతర సందర్భంగా ఆలయం చుట్టు ఎంత వరకు దుకాణాలు, వినోద పరికరాలు ఏర్పాటు చేస్తారని ఈవో కే.వేణుగోపాలచార్యులను అడిగి తెలుసుకున్నారు.జాతర ఆదాయంతో పాటు నిత్యం ఆదాయం పెంపుకు తీసుకోవల్సిన చర్యలను అధికారులతో చర్చించారు.ఆలయానికి వచ్చే భక్తులకు కనీసవసతుల్యైన మరుగుదొడ్లు, త్రాగునీరు, వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఆలయ భూమిపై వివిధ ఆరోపణలు వస్తున్న నేపధ్యంలో ఆలయ భూమికి హద్దులు నిర్ణయించాలని ఆదేశించారు.



దీనిపై స్పందించిన ఈవో ఆలయ హద్దుల నిర్ధారణకు తహసీల్దార్, మండల సర్వేయర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. డీసీ వెంట అసిస్టెంట్ కమీషనర్ ఎం. వీరస్వామి, ఖమ్మం డివిజనల్ ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్, దేవదాయశాఖ సర్వేయర్ అనిల కుమార్, ఆలయ ట్రస్టీ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే.వేణుగోపాలచార్యులు,అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, అధికారులు పగడాల మోహన్‌కృష్ణ, పర్సా సాయి తదితరులు పాల్గొన్నారు.

# గోవిందాతండా గ్రామంలో పురుగుమందుత్రాగిన వ్యక్తి మృతి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్27)మద్యానికి అలవాట్లై పనులకు వెళ్ళకుండా ఇంటి వద్ద ఉంటున్న భర్తను మార్చటానికి భార్య పుట్టింటింటికి వెళ్లింది. దీంతో మనస్థాపంతో ఈనెల 17న తేదిన పురుగుమందు త్రాగిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కారేపల్లి పోలీసుల కధనం ప్రకారం... సింగరేణి మండలం గోవింద్‌తండాకు చెందిన అంగోత్ జగన్(27) మద్యానికి అలవాటు పడి ఏ పనులకు వెళ్ళటం లేదు.దీంతో భార్య ఆమని ఈనెల 17వ తేదిన మందలించి పుట్టింటికి వెళ్ళింది. దీంతో మనస్థాపం చెందిన జగన్ పురుగుమందుత్రాగాడు. గమనించి కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి జగన్ మృతి చెందాడు .దీనికి సంబంధించి భార్య ఆమని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారేపల్లి ఏఎస్సై నాగరాజకుమారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సింగరేణి నుండి పేరుపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం..

## -ఆరు కోట్ల నిధులతో 5 నర కిలోమీటర్ల తారు రోడ్డు..





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి27)మండల కేంద్రం నుండి పేరేపల్లి వరకు పాత రోడ్డును పూర్తిగా తీసివేసి,కొత్త తారు రోడ్డు నిర్మాణం వేయడానికి కొలతలు వేస్తున్న అధికారులు. రహదారి నిర్మాణాన్ని చేయాలని ఒక లైనిస్తు రోడ్డు ఇరుపక్కల శుభ్రం చేస్తున్నాయి.ఆరు కోట్ల రూపాయల నిధులతో ఐదున్నర కిలోమీటర్లు తాగుబోతు నిర్మాణానికి శాంక్షన్ అయింది,ఐదు కిలోమీటర్లు బిటి రోడ్, పేరుపల్లి గ్రామంలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.. గుత్తేదారుకు బీటీ రోడ్డు త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ బి రమేష్ ఏఈ ప్రవీణ్ వర్క్ ఇన్స్పెక్టర్ రాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాముల ఇరుముడి మహెూత్సవం

## - పాల్గొన్న కాంగ్రెస్ నేత మట్టా దయానంద్.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



41 రోజుల మండల దీక్ష అనంతరం అయ్యప్ప మాల ధారణ స్వాములు శబరిమల అయ్యప్ప స్వామి సన్నిదానికి బయలుదేరారు. పెనుబల్లి మండలం పెనుబల్లి కోదండ రామ స్వామి ఆలయంలో 40 మందికి పైగా అయ్యప్ప స్వాములు మండల దినాలు నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామి దీక్షను పూర్తి చేశారు. బుధవారం రామాలయ పూజారి శ్రీరంగం వెంకటాచారి, గురుస్వాములతో ఇరుముడల మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి పూజా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామి నామ చరణతో రామాలయం నుండి వియ్యం బంజర బస్టాండ్ వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్ర చేపట్టి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రల ప్రారంభోత్సవంలో

## -పాల్గొని నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు

## -కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ నుండి వేములవాడ వరకు మొదలైన పాదయాత్రల ప్రారంభోత్సవంలో పాల్గొని నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని మరియు తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ పాదయాత్ర గురువారం వేములవాడ చేరుకుని అక్కడ ముగిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసారయ్య , తెలంగాణ ఉద్యమకారులు రవీంద్ర చౌహాన్ , శ్రీనివాస్ నాయక్ , మోదుగు ఆశీర్వాదం , బచ్చు రమణ , రెడ్డెబోయిన వర లక్ష్మి ఉమ్మడి ఖమ్మం డిస్ట్రిక్ట్ ఉమెన్ చైర్మన్ , గాలి రాము గౌడ్ , ఎల్లన్న గౌడ్ , ఎస్.కె యాకోబు , సుందర్రావు , చక్రధర్రావు , కామని అనంత లక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పద్మ , మరీ , యక లక్ష్మి , షేక్ యాకుబ్ , గాలి రాము , అంకాలు చక్రధర్ రావు , చాగంటి ప్రసాద్ , ఇనుప సుంధారావు , నారపొంగు వెంకటి , నారాపొగు సైదులు , లంజాపల్లి బాబు , కోప్పుల ముని , రచమళ్ళ ఉమాయాదవ్ , ఆకారపు కృష్ణ వేణి , గద్దె వెంకటరమయ్య , అమీన్ తదితరులు పాల్గొన్నారు .

# అయ్యప్ప స్వామికి అవమానం

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



ఆర్టీసీ ఖమ్మం డిపోలో పెంట య్య అనే డ్రైవరు అయ్యప్ప మాల ధారణ వేశారు. విధి నిర్వహణకు వచ్చిన ఆ స్వామిని బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని సెక్యూరిటీ వారు అన్నారు. నేను అయ్యప్ప మాల లో ఉన్నాను ఉదయం పీఠం వద్ద పూజ చేసుకుని వచ్చాను బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం స్వామి లకు అవమానంగా ఉంటుంది అన్నారు అయినా సెక్యూరిటీ వారు ఒత్తిడి చేయడంతో బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశారు. అయ్యప్ప స్వామిని మద్యం సేవించారనే ఉద్దేశంతో బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం మత విశ్వాసాలను అపహాస్యం చేయడమే కాకుండా హిందూ ధర్మాన్ని అవమానించారని ఆవేదన వ్యక్తం చేస్తూ విధులకు వెళ్లారు.

# కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగం పెరగాలి..

## -డేటా ఎంట్రీని పరిశీలించిన డీఎల్పీవో

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్27) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పని వేగం వంతం చేయాలని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి బీ.రాంబాబు అన్నారు. బుధవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను డీఎల్పీవో పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీని అప్రమత్తతంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా చేయాలని ఆపరేటర్లు, సూపర్వైజర్లకు సూచించారు.ఒక కుటుంబ సర్వేను డేటా ఎంట్రీకి ఎంత సమయం పడుతుందో అడిగి తెలుసుకున్నారు.డీఎల్పీవో వెంట తహసీల్దార్ సంపత్‌కుమార్,ఎంపీడీవో జీ.సురేందర్,ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ, సర్వశిక్ష ఉద్యోగులకు కనీస వేతన స్కేలు ఇవ్వాలి - యూటీఎఫ్

## -కేజీబీవీ ఉద్యోగల నిరసన

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్27) కేజీబీవీ,సర్వశిక్ష ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని టీఎస్‌యూటీఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏన్కూర్ కేజీబీవీలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి యూటీఎఫ్ నేత డీఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతన స్కేలు వర్తింప చేయటమేకాకా వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఏండ్ల తరబడి కస్తూర్బాలో పని చేస్తున్న ఉపాధ్యాయులు,ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని దానికి అనుగుణంగా సర్వశిక్ష క్రింద పని చేస్తున్న ఉపాధ్యాయులు,ఉద్యోగులను పర్మినెంట్ చేసి మాట నిలుపుకోవాలన్నారు.కేజీబీవీ ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటానికి టీఎస్‌యూటీఎఫ్ సంపూర్ణమద్దతు తెలుపుతుందన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్, ఎం.పుల్లయ్య నాయకులు నాగేశ్వరరావు, రాధాకృష్ణ,చంద్ర ప్రకాష్,బి.సింగ్యా, శంకరరావు,పుల్లయ్య, రాఘవరావు, తులసి,రాధాకుమారి,కవిత, మంగతాయి,స్వరూప, జ్యోతి,మంగమ్మ, స్రవంతి,రాధిక, శైలజ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి**

**-వి.వెంకటాయపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బోర్వెల్, పైప్ లైన్ ఆర్.ఓ. ప్లాంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ సేవలు అందించే వారే శాశ్వతంగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెం గ్రామంలోని జహీర్ అహ్మద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన బోర్ వెల్, పైప్ లైన్, ఆర్. ఓ.ప్లాంట్ ను, 50 వేల విలువ గల కరెంట్ మోటర్ ను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కుతుంబాక బసవ నారాయణ, కుతుంబాక కోటేశ్వరరావు స్నేహానికి జ్ఞాపకార్థంగా పాఠశాలకు 3 లక్షల 50 వేల విలువచేసే ఆర్.ఓ. ప్లాంట్, బోర్ వెల్, పైప్ లైన్ ను కూతుంబాక మధు, 50 వేల రూపాయల కరెంట్ మోటర్ ను కూరాకుల నాగభూషణం పాఠశాలకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమని అన్నారు. పాఠశాలలో అవసరమైన టాయిలెట్లు సైతం రాబోయే రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. పాఠశాలకు జహీర్ అహ్మద్ పేరు పెట్టారని, కొంత సమయం గడిచిన తర్వాత మన రంగు, కులం, మతం, ఆస్తి ఎవరు గుర్తు పెట్టుకోరని,





సమాజంలో మనం చేసిన సేవే శాశ్వతంగా గుర్తుంటుందని కలెక్టర్ తెలిపారు. సమాజం కోసం పనిచేసే వారికి విలువ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సహాయం చేసే ఆలోచనతో ఉండాలని, మన గ్రామాలను ,రాష్ట్రాలను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చేయాల్సిన పనులు క్రమ పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థి దశలో పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మన స్నేహితులు కూడా బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని, అందు బాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివితేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పాఠశాలలోని లైబ్రరీని పరిశీలించి ఆకర్షణీయంగా, పిల్లలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూస్ కొరకు గతంలో కలెక్టర్ అందించిన లక్షా 50 వేలతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ డ్రెస్, షూస్ ను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు.అనంతరం దాతలు కూతుంబాక మధు, కూరాకుల నాగభూషణం ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్య కమిటీ చైర్ పర్సన్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి.....

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-కూసుమంచి మండలంలో పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రోడ్డు అభివృద్ధి పనులను పూర్తిగా నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి ముత్యాల గూడెం, చేగొమ్మ, జీళ్లచెరువు గ్రామాల్లో చేపట్టిన సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, పది కాలాల పాటు ఉండేలా పకడ్బందీగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలి......

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకి వారానికి రెండుసార్లు ఫోన్ చేసి ఫాలో అప్ చేయాలి**

**-ప్రభుత్వ పాఠశాలల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ. లతో సమీక్షించారు. పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఖాళీలు ఏర్పడ్డాయా, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్, నాలెడ్జ్ బుక్ లెట్, మిడ్ డే మిల్, సైన్స్ ఫెయిర్, న్యూట్రీ గార్డెన్, 10వ తరగతి పరీక్షలు, తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో 10వ తరగతి పరీక్షలు చాలా కీలకమని, ఇక్కడ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువు నిలిపి వేసే ప్రమాదం ఉందని, కావున వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వారం రోజులలో బాగా చదివే పిల్లలు ఏ కేటగిరి, యావరేజ్ పిల్లలను బీ కేటగిరీ, ఫెయిల్ అవుతారు అనుకునే పిల్లలను సి కేటగిరీ గా విభజించాలని అన్నారు. బీ క్యాటగిరి పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన అదనపు శిక్షణ అందించాలని అన్నారు. సి కేటగిరీ పిల్లలకు ముఖ్యమైన పాఠ్యాంశాలు అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని అన్నారు. ప్రతి క్యాటగిరి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షలు అలవాటు అయ్యే విధంగా వీలైనంత వరకు ఎక్కువ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. సీ కేటగిరీ విద్యార్థులకు ఇప్పటి నుంచి గతంలో పరీక్షలలో అనేకమార్లు వచ్చిన ప్రశ్నలు, పాఠ్యాంశాలు బోధిస్తూ వారానికి రెండు రోజులు పరీక్షలు పెట్టాలని అన్నారు. చదువులో వెనుకబడిన సి క్యాటగిరి విద్యార్థుల తల్లిదండ్రులకు వారానికి 2 సార్లు ఫోన్ చేస్తూ పిల్లలను ఇంట్లో కూడా కొంత సమయం చదివించాలని, చదివే వాతావరణం ఇంట్లో కల్పించాలని, నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ చేయాలనీ అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఆ సమయంలో వారికి మంచి పౌష్టికాహారం అందించాలని, దీనికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల కోసం జనవరి నెలలో ఒక మోటివేషన్ సెషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఏదైనా సలహాలు, సూచనలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామని, 16 పాఠశాలల్లో అమలు చేశామని అన్నారు.16 పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయని, మిగిలిన ఉన్నత పాఠశాలలో సైతం స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు నేర్పే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ ద్వారా వచ్చే మార్పు ఇతర



శాఖల ద్వారా సాధ్యం కాదని, మన పై అత్యధిక బాధ్యత ఉంటుందని, దీనినీ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డా. శ్రీజ మాట్లాడుతూ, పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు ఏదైనా కారణం చేత సెలవు లో ఉంటే మండల పరిధిలో డిప్యూటేషన్ విధులు కేటాయించి ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థుల హాజరు అంశాన్ని ప్రతి వారం మండల విద్యా శాఖ అధికారి రివ్యూ చేయాలని, తక్కువ హాజరు ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ ఏర్పాటుకు వీలుగా అవసరమైన కూరగాయల మొక్కలు, మెడిసినల్ మొక్కలు గ్రామాలలోని నర్సరీలో పెంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అభ్యాస దీపికలతో పాటు విద్యార్థులకు మరింత సమాచారం అందించేందుకు ఖమ్మం నాలెడ్జ్ బుక్ లెట్ తయారు చేస్తున్నామని, మండలాలలో ఒక్కో సబ్జెక్ట్ నుంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఈ బుక్లెట్ రూపొందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం పర్యవేక్షణకు ప్రతిరోజు ఒక్క ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలని, పిల్లల భోజనం నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎం.ఈ.ఓ లు, హెడ్మాస్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహరహిత భద్రాద్రి కై ప్రతిజ్ఞ పూనుదాం

## –జిల్లా కలెక్టర్ జితేష్. వి.పాటిల్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–**

బాల్యవివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని అందుకు అందరం కలిసి బాల్యవివాహాలను చేయము ప్రోత్స హించము అని ప్రతిజ్ఞ పూనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాల్వంచలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బాల్య వివాహల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో ఒకేసారి ప్రతిజ్ఞ చేస్తున్నారని ఇది బాలల భవిష్యత్తుకు ఎంతో కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని సూర్యపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందన్నారు. కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది అని ఆ ధర్మాన్ని కాపాడే సమయంలో ప్రభుత్వం అక్కడ ఉంటుందని బాల్య వ్యవహారాల నిర్మూలనలో కూడా పూర్తిస్థాయి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం





అందిస్తామని తెలిపారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, పారాలిగల్ వాలంటీర్ల ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు చిన్నపిల్లలకు మ్యారేజ్ చేస్తే పెళ్లి చేసిన వారికి పురోహితుడికి వచ్చిన బందు గణాల పై కేసు నమోదు అయితే రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ 1లక్ష వరకు విధించవచ్చునని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహం అనేది చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి బాలికలే కాకుండా బాలురకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. మరో అతిథి జిల్లా సంక్షేమ అధికారి లెనినా మాట్లాడుతూ సంక్షేమశాఖ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాల బాలికల శ్రేయస్సుకై అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులు నిరంతరం పనిచేస్తూ ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే వెళ్లి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ బాలలను వారి విద్య కొనసాగేలా చూస్తున్నట్లు తెలిపారు. జిసిడిఓ అన్నామణి మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని బాలికలు అందరూ చదువులలో, ఆటలలో రాణించాలని నేటి బాలలే రేపటి పౌరులని మీ మేధస్సు దేశానికి ఎంతో అవసరం అని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరి కుమారి మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా బాలలకు అన్ని రకాల సేవలను అందిస్తున్నామని ఎవరైనా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే






వెంటనే 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. బాల్య వివాహాలు లేని భద్రాద్రి కొత్తగూడెం కై ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకొని ప్రజల భాగస్వామ్యంతో త్వరలోనే ఆ అక్కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత రెండున్నర సంవత్సరాలుగా బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ తల్లిదండ్రులకు బాల బాలికలకు ప్రజలకు బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ వారి పిల్లలు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రతిజ్ఞ జరిగే సమయంలోనే బాల బాలికలు అందరి చేత కలెక్టర్ బాల్య వివాహ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డిసిపిఓ హరి కుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని తులసి, సీనియర్ అడ్వకేట్ మెండు రాజమల్లు, ఏఐడీ కుటుంబరావు, శేఖర్, మోహన్, జ్యోతి, 1098 టీం, సఖి వన్ స్టాప్ సెంటర్ టీం, డిస్టిక్ హబ్ టీం, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీఐ తీరు.. పత్తి రైతు కన్నీరు

**– రెంటికి చెడిన రేవడిలా పత్తి రైతులు,– తేమశాతం పేరుతో దగా చేస్తున్న వ్యాపారులు**

**–సీసీఐ కేంద్రాల్లో కొరవడిన అధికారుల నిఘా, – పంటను 'ప్రైవేట్'కు తెగనమ్ముకుంటున్న వైనం**







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతుల కష్టాలు రాస్తే రామాయణం.. చెబితే భాగవతం అన్నట్లు ఉంది. వానకాలం సీజన్ ఆరంభమైంది మొదలు పంట చేతికొచ్చే వరకూ జిల్లా రైతులు అడుగడుగునా అరిగోస పడుతున్నారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం చేయూతనివ్వాల్సిందిపోయి మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నది. పంటల పెట్టుబడి(రైతుబంధు) రాక, రుణమాఫీ పూర్తిగా జరగకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి మరీ పంటను కంటికిరెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. వీటన్నింటినీ తట్టుకొని నిలబడిన రైతులకు తీరా మార్కెట్లో మద్దతు ధర లేకపోవడంతో వారి పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్లు ఉంది. ప్రధాన పంట అయిన పత్తి తీరా చేతికొచ్చేసరికి ఆశించిన ధర రాకపోవడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.

పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలకు రైతులు పోయే పరిస్థితి లేదు. సీసీఐ అధికారులు పెడుతున్న అనేక కొర్రీల కారణంగా ప్రైవేట్ వ్యాపారులకే పంటను తెగనమ్ముకుంటున్నారు. ప్రైవేట్తో పోల్చుకుంటే కనీసం పావుశాతం సైతం సీసీఐ అధికారులు పంట కొనలేదు. తేమశాతం పేరుతో కొర్రీలు పెడుతున్న తరుణంలో సదరు రైతులు అదే సీసీఐ కేంద్రంలో అదే జిన్నింగ్ మిల్లు యజమానికి అడ్డికి పావుశేరు చొప్పున పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధిలోని శ్రీ భాగ్యలక్ష్మికాటన్ ఇండస్ట్రీస్లో రైతులు ఆందోళనకు దిగారు. సీసేవారు ఇష్టం వచ్చిన తీరులో నిబంధనలు పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ, కాయ ఉందంటూ తిరిగి పంపించటం దారుణమని సీసీఐ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. తేమశాతం చూసిన తర్వాత పత్తిని సగభాగం దిగుమతి చేసుకొని ఈ పత్తి బాగాలేదు నాకు వద్దు అని తిరస్కరించిన వైనం. ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించగా నాకు నచ్చితే కొంటా లేకపోతే కొనను అని చీదరించుకుంటూ రైతులతో మాట్లాడిన సిసిఐ అధికారి ! ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామానికి చెందిన బెల్లం రమేష్ అనే రైతు తను ఆరుగాలం పండించిన, పత్తి పంటను విక్రయించేందుకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండా సమీపంలో గల శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్లుకు తన సొంత ట్రాక్టర్లో తీసుకొని రాగా తేమ శాతాన్ని చూసిన సీసీ అధికారులు 8 వచ్చింది అక్కడి నుంచి పత్తిని కాటా పెట్టిన తరువాత దిగుమతి చేసే సమయంలో సగం పత్తిని దిగుమతి చేసిన తర్వాత మీ పత్తి నాకు నచ్చలేదు మీ పత్తిని మీరు తీసుకొని పోండి అని చెప్పటంతో రైతులు ఆందోళనకు దిగారు. సీసీఐ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం పట్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని పత్తి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# రోగులకు అసౌకర్యం కలుగకుండా సేవలు అందించాలి

## –జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** రోగులకు అసౌకర్యం కలుగకుండా సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి సిబ్బందికి ఆదేశించారు. ఖమ్మం నగర ంలోనిబివై.ఎస్సా.ఆర్. నగర్ బస్తి దవాఖానా ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న వైద్య ఆరోగ్య సేవలను పరిశీలించారు. ఓ.పి. సేవలు, ఫార్మా సి స్టోర్, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి రోగులకు అసౌక ర్యం కలుగకుండా సేవలు అందించాలని సూచించారు. అలాగే మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల అరి కట్టే కార్యక్రవ ుంలను పగడ్బందీగా నిర్వ హించాలని చెప్పా రు. వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం పరిశీలించి, వాక్సిన్ నిలువలు, కోల్డ్ చైన్ మెయింటైన్ చేస్తూ పిల్లలకు టెక్నికల్ గా ఏ ఇబ్బంది లేకుండా అందించాలని, అందించిన సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్ డేట్ చేయాల న్నారు. ఆమె వెంట వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# హెచ్–58 కెటిపిఎస్–7 వ దశ రీజినల్ అధ్యక్షులుగా దంచనాల




**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్–58 (రికగ్నైజ్డ్) (టిఆర్‌వికెఎస్) కెటిపిఎస్–7 వ దశ రీజనల్ అధ్యక్షులుగా దంచనాల రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కెటిపిఎస్ ప్రాంతీయ కార్యాలయంలో తోట కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కెటిపిఎస్–7 వ దశ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ పాల్గొని మాట్లాడారు. కార్మికుల, ఉద్యోగుల, ఆర్టిజన్స్ యొక్క ముఖ్య సమస్యల పరిష్కారం కొరకు ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఏర్పడినదని ఈ దిశగా టిఆర్‌వికెఎస్ సంఘం ప్రయత్నం చేస్తున్నదని తెలిపినారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రమేష్ ని సమావేశంలో పాల్గొన్న అందరు నాయకులు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు, జెన్కో నాయకులు, కెటిపిఎస్–7 వ దశ రీజనల్ నాయకులు, కెటిపిఎస్– 5 & 6 దశల రీజినల్ నాయకులు, బిటిపిఎస్ రీజినల్ నాయకులు, వైటిపిఎస్ రీజినల్ నాయకులు, ఆర్టిజన్ నాయకులు పాల్గొని దంచనాల రాంబాబుకి అభినందనలు తెలిపినారు. తదనంతరం కెటిపిఎస్–7 వ దశ రీజినల్ అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన దంచనాల రాంబాబుని, ఇటీవల నూతనముగా వైటిపిఎస్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక కాబడిన మల్లెల వీరనారాయణని, నాదెళ్ల రవికుమార్‌ని జెన్కో అసిస్టెంట్ సెక్రటరీగా నియమింపబడిన మోతుకూరు ప్రేమ్‌కుమార్‌ని నాయకులు సన్మానించారు.

# ఆధార్ స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేనివి



**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) –** వలస ఆదివాసులకు ఆధార్ స్వచ్ఛంద సంస్థ చేసే సేవలు మరువలేనిదని ఏడుళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం కరకగూడెం మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన నీలాద్రి పేటలో ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్ ఆధ్వర్యంలో ఏడుల్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్సై రాజేందర్ చేతుల మీదుగా చాపలు, డోర్ కర్టెన్స్, చెప్పులు, దుస్తులు, వాటర్ బాటిల్స్, సామాగ్రి పెట్టుకోవడానికి బ్యాగులు, బెడ్ సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆధార్ సంస్థ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ మండలంలో ని వలస ఆదివాసి గ్రామాలలో ఆధార్ స్వచ్ఛంద సంస్థ అనేక అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రానున్న రోజుల్లో వలసి ఆదివాసి గ్రామాలకు స్వచ్ఛత సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే.దొర, శివ, వినోద్, ఉమామహేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఉపరితల గని ఆత్మీయ అభినందన సభ





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కోయగూడెం ఉపరితల గని ఆవరణలో ఆత్మీయ అభినందన సభ నిర్వహణకార్యక్రమం సింగరేణి అధికారులు బుధవారం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి గోవింద రావు అధ్యక్షత న జరిగిన సభలో ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ మాట్లాడారు .కోయగూడెం ఉపరితల గని ఉద్యోగులు ఎంతో క్రమశిక్షణతో, రక్షణ సూత్రాలను పాటిస్తూ సంస్థ నిర్దేశించిన, లక్ష్యాన్ని గడువుకు ముందే చేదించడంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని, ఇటు రక్షణలోనే కాకుండా, పర్యావరణ పరమైన అంశాలపై ఎన్నో అవార్డులను అందుకున్నారన్నారు. ఇల్లందు ఏరియా కు కోయగూడెం ఉపరితల గని ఒక తలమానికంగా ఉన్నదన్నారు. పనితీరుని భవిషత్తులో కూడా కనబరుస్తూ , ఇల్లందు ఏరియా కు మంచి పేరు తేవాలని కోరారు. తదుపరి జిఎంను కేఓసి అధికారులు ఉద్యోగులు, యూనియన్ నాయకులు,ఏరియా స్టోర్ అధికారులు, ఉద్యోగులు సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ జివి మోహన్ రావు, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్,యూనియన్ నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు,అశోక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జేబీసీసీఐ మెంబర్ మంద నరసింహారావు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి కార్మికుల సమస్యలపై రేపు జరగబోవు డైరెక్టర్ స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికులు చాలా రోజుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జేబీసీసీఐ మెంబర్ మంద నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కార్మికులకు కార్మిక సంఘాల మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండాలని తెలిపారు. చాలా రోజుల తర్వాత జరుగుతున్న ఈ స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికులకు ఆర్థిక నష్టం చేసే అంశాలను, సొంతంటి అమలు కొరకు ముఖ్యంగా చర్చించి పరిష్కరించాలని కార్మికుల తరఫున గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు, యజమాన్యానికి కార్మికుల తరఫున సూచన తెలియజేశారు.

## పాఠశాలలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలోని పలు పాఠశాలలలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలు చేసినట్లు సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ తెలిపారు. టేకులపల్లి లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల , ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ చలికాలంలో వచ్చే వ్యాధులైన జలుబు, ఫ్లూ ,దగ్గు, సైనసైటిస్ ,బ్రాంకైటిస్ ,ఆస్తమా వంటి వ్యాధులపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, స్టాఫ్ నర్స్ లు ఎండి రేష్మ,తార ఏఎన్ఎంలు స్వప్న, సులోచన, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో నీళ్ల బోర్

### ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఆరో వార్డులో ఉన్నటువంటి మాదిగ సంక్షేమ సంఘం ఆఫీస్‌లో కొత్తగూడెం యంగ్ అండ్ డైనమిక్ లేడీ లీడర్ కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి నీళ్ళ బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తమ కార్యాలయంలో నీళ్ల బోర్ కావాలని అడిగినారు తప్పకుండా నీళ్ల బోర్డు వేయిస్తా అని చైర్‌పర్సన్ ఇచ్చిన మాటని నిలబెట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మున్సిపల్ చైర్ పర్సన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమలయ్య, భూక్య శ్రీను, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, ప్రధాన కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా నాయకులు ఆవులూరి సంజీవరావు, మైను. ఎండీ.ఖాజా, భక్ష్, షరీఫ్ ఎస్.కె షమ్మీ, సుందర్ పాసి, కొత్తూరి మదనయ్య, కూరగాయల శ్రీనివాస్, కొత్తూరు రవి, ఇల్లందుల దుర్గయ్య, తిప్పారపు ఎల్లయ్య, మద్దికుంట గణేష్, బొంకురి పోశం, జంగం కృష్ణ, పెరిక ఇల్లందుల పోచయ్య, ఎస్.కె.నాగుల్ మీరా, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రజల సంక్షేమమే పోలీసుల లక్ష్యం ఇల్లందు డి ఎస్పీ చంద్రబాను





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఆదివాసి ప్రజల సంక్షేమమే పోలీసుల లక్ష్యం అని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. బుధవారం కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో గుండాల హాస్పిటల్ సిబ్బంది వారి సహకారంతో కొమరారం పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామానికి చెందిన 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా దోమలు అధికమై మలేరియా, డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది, కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిషేధిత సిపిఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని, మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతీ, యువకులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన గుండాల గవర్నమెంటు హాస్పిటల్ వైద్య బృందానికి, కొమరారం పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా డిఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల సిఐ యల్ రవీందర్ , కొమరారం ఎస్సై సోమేశ్వర్, గుండాల గవర్నమెంటు హాస్పిటల్ డాక్టర్ మనీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రమైన టేకులపల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు బుధవారం నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్. బి సంతు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ ప్రైవేటు పాఠశాల అనుమతులపై విచారణ జరిపించాలి

**పక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఎన్వోసీ లేకుండా అనుమతి ఎలా?**

**అధికారుల డబ్బు దాహార్తికి ప్రభుత్వ పాఠశాల బలి**

**ఇష్టారాజ్యంగా ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు**

**బుద్ధ ఎడ్యుకేషనల్ సొసైటీలో సభ్యులెవరూ?**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని రేగళ్ల గ్రామంలో గల సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అర్హులైన ఉపాధ్యాయులు లేరని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందారని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు పలు సమస్యలు దృష్టికి తీసుకెళ్లగా పాఠశాలలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.అభిమన్యు, బి.వీరభద్రం సర్వేలో గుర్తించిన అంశాలను మీడియాకు తెలియజేసారు. సిద్ధార్థ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పాఠశాలను ఆనుకోని ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఎన్వోసీ లేకుండానే, గతంలో పనిచేసిన ప్రతాపరెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు గతంలో పనిచేసిన మండల ఎంఈవో లు ఇద్దరూ ప్రైవేటు పాఠశాల యాజమాన్య ఆమ్యామ్యాలకు తలొగ్గి ప్రభుత్వ పాఠశాల నిర్వీర్యానికి కారకులయ్యారు. రేగళ్ళ ప్రధాన రహదారిపై రేగళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగానే సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాలను బుద్ధ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పాఠశాల ప్రారంభంలో కొన్నాళ్ళు ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్వహించారు. పాఠశాలకు అనుమతి పొందేందుకు ఎదురుగా ఉన్న రేగళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఎన్వోసీ అవసరం ఉండగా అదేమీ అవసరం లేకుండానే గతంలో పనిచేసిన ఎంఈవో, డీఈవో లు తప్పుడు పద్ధతుల్లో అనుమతులిచ్చారు. గతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అదే చోట ప్రైవేటు పాఠశాలను స్థాపిస్తే ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనీ, మూతపడే పరిస్థితి వస్తుందని అధికారులకు పలుమార్లు తెలిపినా ఆనాటి మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయుడి ఎన్వోసీ లేకుండానే అనుమతులిచ్చారు. గతంలో పనిచేసిన డీఈవో తన బదిలీకి కొద్దిరోజుల ముందస్తుగానే, మండల విద్యాశాఖ అధికారి తప్పుడు రిపోర్ట్ తో ఇద్దరూ ఆమ్యామ్యాలు పుచ్చుకొని అనుమతులిచ్చారు. ఈ కారణంగా విద్యార్థులతో కళకళలాడుతూ ఉండే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు కేవలం 70 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. గత నాలుగేళ్ళ క్రితం ప్రారంభమైన ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నేడు 250 గా ఉంది, యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులనూ వేధిస్తూ అనేక రకాల ఫీజులు వసూళ్లు చేస్తుంది. ఫీజులు చెల్లించని విద్యార్థులను బయట నిలబెట్టడం, బస్సు ఎక్కకుండా అడ్డుకోవడం, చిన్న పిల్లలను కొట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతుంది. అర్హులైన ఉపాధ్యాయ విద్యనభ్యసించిన ఉపాధ్యాయులే లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బినామీ పేర్లతో సొసైటీకి అనుమతులు పొంది, గిరిజన ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. బుద్ధ సొసైటీ నిర్వాహకులేవరో, ఎవరి పేరుతో అనుమతులు పొందారో అధికారులే చెప్పాలి. పాఠశాల అనుమతులపై తగు విచారణ జరిపించాలని, అక్రమ ఫీజుల వసూళ్ల పై చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయుల అర్హతలు బహిరంగంగా నోటీసు బోర్డులో ప్రదర్శించాలని కోరారు. తప్పుడు పద్ధతుల్లో అనుమతులు పొందిన పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు, లేదంటే పాఠశాల ఎదుట, మండల, జిల్లా విద్యాశాఖ అధికారుల కార్యాలయాల ఎదుట వరుస ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. దీనిపై సమగ్ర జరపాలనీ, లేదంటే స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య**



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** డిసెంబర్ 22,23 తేదిలో ములుగులో జరుగు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 9 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో తుడుందెబ్బ గుండాల మండల కమిటీ అధ్యక్షులు గోవింద నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పునెం బాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు దుగ్గరపు వీరభద్రమ్,జిల్లా ప్రధాన కార్యదర్శి,చింత వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ నాయకులు పుణెం శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ ఎర్రయ,మోకాల కన్నయ్య,కిషన్ రావు,కల్తీ మల్లయ్య, ఈసం, సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి మొకాల మహేందర్, ప్రభాకర్, జవ్వాజి జోషి, ఇర్ప రాజేందర్, కృష్ణ, పాయం శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులుగా షాకీర్ నియామకం

**రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన ఆటో యూనియన్ నాయకులు**




చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ షాకీర్ ఎన్నికయ్యారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమ్మలయ్య షాకీర్ ను జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు నియమించారు. షాకీర్ నియామకం పట్ల చంద్రుగొండ ఆటో యూనియన్ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడికి, జిల్లా కమిటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన షాకీర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆటో కార్మికులకు ప్రతి సంవత్సరం రూ 15వేలు, 55 సంవత్సరాల దాటిన ఆటో డ్రైవర్లకు పింఛను, అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ కాలనీలు, ఆటో కార్మికుడికి రూ 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పోలీస్ చలానాల నుంచి ఆటోలను మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహ్మద్ జహీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి గోండ్యాల రాధాకృష్ణ, ఎండి ముంతాజ్, బడే బాయ్, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**మండలంలోని కాకర్ల గ్రామంలో గుండా సీతారాములు ఇటీవల వృద్ధాప్యంతో మరణించారు. ఆయన దశదిన(ఇష్టబంతి) కార్యక్రమాన్ని బుధవారం వారి కుమారుడు, పాత్రికేయులు గుండా సత్యనారాయణ కాకర్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై సీతారాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, నర్వనేని పుల్లారావు, యల్లంకి చిన్న నాగేశ్వరావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, ధరావత్ రాంబాబు,పాత్రికేయులు మోదుగు ఆదామ్,షేక్ సిద్దిఖ్,కృష్ణ ప్రసాద్(కెపి), వ్యాపారవేత్త కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన తుళ్లూరి బ్రహ్మయ్య



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండల ఘంటారావం దినపత్రిక విలేకరి పర్శబోయిన రాధాకృష్ణ తండ్రి లక్ష్మయ్య అనారోగ్యము తో మరణించారు. విషయం తెలుసుకున్న డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత లక్ష్మయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు కమటం వెంకటేశ్వర్‌రావు ,కాంగ్రెస్ నాయకులు బిక్కసని సత్యనారాయణ, వేములపల్లి రమేష్ కమటం నరేష్,కర్రి భువన సంతోష్,నెహ్రూ తదితరులు ఉన్నారు.

# లక్ష్మయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటారావం దినపత్రిక విలేకర్ రాధాకృష్ణ తండ్రి పర్శబోయిన లక్ష్మయ్య అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వారి స్వగృహానికి వెళ్లి లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – జిల్లా కేంద్ర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 29న నిర్వహించ తలపెట్టిన దీక్ష దివస్ ను విజయవంతం చేయాలని భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిబాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ ను నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ దీక్ష దివస్ లో జిల్లా స్థాయి నాయకులు, మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై దీక్ష దివస్ ను విజయవంతం చేయాలని గిరిబాబు పిలుపునిచ్చారు.

## ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)** – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం సంజయ్ నగర్ లో కాంగ్రెస్ నాయకులు జేవిఎస్ చౌదరికి చెందిన ఎస్ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హల్ ను రెవిన్యూ, నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న పథకం మెనూ ప్రకారం అందించాలి

### ఎంఈఓ నాగయ్య



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)** –మధ్యాహ్న పథకం మెనూ ప్రకారం అందించాలని పినపాక ఎంఈఓ నాగయ్య పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆయన పలు పాఠశాలలను సందర్శించారు. జానంపేట ముకుందాపురం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక పరిశీలన చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పరిశీలనలో భాగంగా మధ్యాహ్న భోజనం అందించే వంట గదుల పరిశుభ్రత పరిశీలన చేశారు.మెనూ ప్రకారం చేయుటగురించి మధ్యాహ్న భోజనం వర్కర్లకు సూచించారు. మెనూ చార్ట్ ను వంట గది వద్ద ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జానంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి , సిఆర్పి ముఖేష్ పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో విద్యార్థులకు వన సందర్శిని కార్యక్రమం



### అడవుల సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన, టూరిజం పై అవగాహన

### తల్లాడ రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కలిగించాలని లక్ష్యంతో అటవీశాఖ ఆధ్వర్యంలో వన సందర్శిని కార్యక్రమం నిర్వహించారు. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులను గట్టుగూడెం డిప్యూటీ రేంజర్ పి సురేష్ ఆధ్వర్యంలో వన సందర్శిని కార్యక్రమం చేపట్టారు. తల్లాడ రేంజ్ అటవీ శాఖ సిబ్బంది విద్యార్థులను దగ్గరుండి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అడవుల సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన, టూరిజంపై విద్యార్థులకు అవగాహన పెంపొందోలే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విద్యార్థులను బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతం వరకు స్కూల్ బస్సులో తీసుకెళ్లి అక్కడ నుంచి ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్, తల్లాడ రేంజ్, గట్టుగూడెం సెక్షన్, బ్రహ్మాలకుంట బీట్ పులిగుండాల ప్రాజెక్టు వరకు ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులను అటవీ ప్రాంతంలో కొన్ని ప్రాంతాలను తిప్పి అటవీ ప్రాముఖ్యతను, చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలు, నేటి సమాజంలో ప్లాస్టిక్ వాడకం వల్ల జరుగుతున్న అనర్థాలను క్లుప్తంగా వివరించారు. త్వరలో కనకగిరి హిల్స్, పులిగుండాల, టూరిజం కు అనువైన స్థలంగా రూపుదిద్దుకుంటుందని ఈ ప్రాంతం దేశంలోనే ముఖ్యమైన సందర్శన కేంద్రంగా ఉండబోతుందని విద్యార్థులకు వివరించారు. టూరిజం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేసి విదేశాలకు వెళ్తున్నారని. విదేశాలకు వెళ్ళినా కూడా ఇక్కడ ఉన్న అనుభూతులు పచ్చదనం ప్రకృతి సోయగాలు ఎక్కడ ఉండవని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో, కలిసి సహపంక్తి భోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తల్లాడ రేంజర్ ఉమా, సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపల్ సిస్టర్ లతా, తల్లాడ డిఆర్ఓ బి శ్రీను, కల్లూరు డిఆర్ఓ డి రాంసింగ్, కన్సలేట్ బీట్ ఆఫీసర్ లావణ్య, బీట్ ఆఫీసర్ నాగరాజు, లింగగూడెం సెక్షన్ ఆఫీసర్ బి కాలు, తల్లాడ రేంజ్ సిబ్బంది మునీర్, కృష్ణ, లక్ష్మీనారాయణ, నవీన్, సురేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల్లో శాంక్షన్ పోస్టులు మంజూరు చేయాలి



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)**– విద్యుత్ సంస్థల్లోని కార్మికుల విభాగంలో శాంక్షన్ పోస్టు మంజూరు చేయాలని టిఎస్ పిఈయూ–1535 సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ వజీర్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సిబ్బంది కొరత వల్ల ప్రస్తుతం ఉన్న కార్మికుల మీద పని భారం అధికమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం –1535 కేంద్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్కో ,ఎస్పిడిసిఎల్ అండ్ ఎన్పిడిసిఎల్ నుండి యూనియన్ శాఖల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వజీర్ హాజరై ప్రసంగించారు. పెండింగ్ లో ఉన్న డిఏ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ సంస్థాగత అంశాలపై మాట్లాడుతూ నూతన కమిటీ లో ప్రతిభావంతమైన నాయకులకు పదవులు కట్టబెట్టి ప్రతిభను ప్రోత్సహిస్తామని చెప్పారు.కార్మిక సంక్షేమానికి అలుపెరుగని పోరాటం చేస్తున్న యూనియన్ తమదేనని కొనియాడారు. కార్మిక సమస్యలపై ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో యూనియన్ సభ్యత్వం పెంచేందుకు కృషి చేయాలన్నారు. వచ్చే ఏడాది నూతన సంవత్సర డైరీ ని,క్యాలెండర్ ఆవిష్కరణల పై చర్చ జరిగింది.యూనియన్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెనకో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.రాము, జి. కుమారస్వామి ఎన్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగ శ్రీను, మూర్తి,సెంట్రల్ కమిటీ కోశాధికారి పుట్ట నాగేశ్వరరావు , నాయకులు తుంపూరివిజయ్,ఎండి. గౌసిద్దీన్, ఎం.శ్రీధర్, దానం నరసింహారావు, వల్లమళ్ల ప్రకాష్, అంబాల శ్రీను, అక్కెనపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి పుల్లారావు, వెలదండి ప్రసాద్,ఆర్. రామచందర్,సిద్ధులు హుస్సేన్,ఏ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రెడ్డి బంధువులు ఐక్యంగా సమాజ సంక్షేమం కోసం ముందుకు సాగాలి



### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### విజయవంతంగా కార్తీక మాస వనమహోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్)** – రెడ్డి బంధువులు ఐక్యంగా సమాజ సంక్షేమం కోసం ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల సెంటర్ పార్కులో కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెడ్లు అందరూ ఐక్యంగా సమాజంలోని అన్ని వర్గాల, అన్ని కులాల ప్రజలకు బంధువులుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, సమాజ హితమే మార్గంగా మహానుభావులు చూపిన మార్గంలో ప్రేమ వాత్సల్యంతో అందర్నీ కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు బుట్టెం మాధవరెడ్డి మాట్లాడుతూ రెడ్లు సమాజం కోసం చేసిన త్యాగాలను కొనియాడారు. తొలుత శ్రీనివాస్ రెడ్డికి మేళతాళాలతో కోలాటం వేద పండితుల ఆశీర్వచనాలతో ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానం పలికారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా పూలమానులతో సాల్వలతో సత్కా రం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాట డాన్సులతో సభికుల కేరింతలతో సభా వేదిక ప్రాంగణం అంతా హోరెత్తిపోయింది. కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సంఘం గౌరవ అధ్యక్షులు సీనియర్ నాయకులు లేళ్ళ వెంకట్రెడ్డి, మేరెడ్డి జనార్దన్రెడ్డి, పోరెడ్డి గోపాల్రెడ్డి, కొడగండ్ల వెంకట్ రెడ్డి, ముప్పాని సోమిరెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వజ్రాల జమలారెడ్డి, వై.శ్రీనివాస్రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జవహర్రెడ్డి, కోశాధికారి కాసాని శ్రీనివాస్రెడ్డి, అధికార ప్రతినిధి వై.శ్రీనివాస్రెడ్డి, ఆర్గనైజేషన్ కార్యదర్శి పైడిమర్ల శ్రీనివాస్రెడ్డి, సంఘం నాయకులు లింగం పిచ్చిరెడ్డి, రెడ్డం తులసిరెడ్డి, గుణాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి నరేందర్ రెడ్డి, విప్లవరెడ్డి, నాదేళ్ల సుబ్బారెడ్డి, అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి, దుగ్గెంబడి విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సులబ్ సంస్థల శ్రమదోపిడిని ఆపాలి



ఐఎఫ్‌టియు జాతీయ నేత టిఎస్ పిలుపు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి సులబ్ కార్మికుల బోనస్ పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు అధ్యక్షుడు డి.బ్రహ్మానందం అధ్యక్షత వహించగా ఈ ధర్నా నుద్దేశించి ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా 220 సులభ్ లు ఉన్నాయని ఈ సులబ్ లకు భూమి, నీరు, కరెంటు నిర్మాణ ఖర్చులు కూడా సింగరేణి సంస్థ ఇస్తుందని, సింగరేణి యాజమాన్యం ఒక్క సులబ్ కు 24 వేల చొప్పున చెల్లిస్తుంది.కానీ సులబ్ సంస్థ వారు కార్మికునికి 15000 ఇస్తున్నారు.సులబ్ క్లీనింగ్ కొరకు నెలకు 600 రూపాయలు ఖర్చవుతుంది.400 సూపర్వైజర్ కు జీతం మొత్తం 1000 రూపాయలు నెలకు ఖర్చవుతుంది.ఒక సులబ్ కు 800 రూపాయల కమిషన్ తీసుకుంటుంది అంటే నెలకు 20 లక్షలు, సంవత్సరానికి 2 1/2 కోట్ల లాభాలు పొందుతూ సులభ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తుందనేది ఇక్కడ స్పష్టంగా అర్థం అవుతుంది. సింగరేణిలో కొందరు అధికారులు కార్మికుల శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. సమాజంలో ఎవరు చేయని ఈ పనిని అట్టడుగు వర్గాలు చేస్తున్నారని సులబ్ జీవిస్తున్నారని వారికి జీవనాధారం కూడా అదేనని వారు అన్నారు. సులభ్ లు శుభ్రపరిచే యాసిడ్,ఫినాయిల్ క్లీనింగ్ వల్ల అనేక వృత్తి సంబంధ వ్యాధులతో సంవత్సరానికి 6 ఏడుగురు చనిపోతున్నారని వారన్నారు. ఆరోగ్య భద్రత కోసం కనీసం సులభ సంస్థ వారు కార్మికులకి గ్లౌజులు, మాస్కులు, షూలు కూడా ఇవ్వడం లేదని ఈ ప్రమాదంతో చనిపోయిన కార్మికులకు ఎలాంటి ఆర్థిక సాయం, నష్ట పరిహారం గాని అందజేయడం లేదు.సులబ్ కార్మికులకు పి ఎఫ్ ఎస్ ఐ వైద్య సౌకర్యం లేదని తక్షణమే ఈ సౌకర్యాలు కల్పించాలని వారు సింగరేణి డిమాండ్ చేశారు. సులబ్ కార్మికులను దోపిడీ చేస్తున్న సులభ సంస్థకు టెండర్లు ఇవ్వవద్దని వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న సులభస్థకు సింగరేణి సంక్షేమం పేరుతో కోట్లాది రూపాయల ఖర్చు పెడుతున్నారని యజమాన్యం వారి టెండర్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంక్షేమం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని ప్రగల్భాల్ పలుకుతున్న యజమాన్యాలు సులభ కార్మికులకు కనీస సౌకర్యాలు ఇవ్వకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ఈ సమస్యలపై రేపు హెడ్ ఆఫీస్‌లో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో అధికారులు చర్చించాలని ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. తఅనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జీఎం పర్సనల్ కవితా నాయుడుకి అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, అధ్యక్షులు మోత్కూరి మల్లికార్జునరావు, రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, ఎండి.జాఫర్, టి.శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ, లక్ష్మి, మీనా, వెంకట్, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# జి.యంను సన్మానించిన జే.కే కాలనీవాసులు



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక జెకె కాలనీ వాసులు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనందును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ జే.కే కాలనీలో నివసిస్తున్న కార్మికులకు మంచినీటి సమస్య ను శాశ్వతంగా పరిష్కరించారని, కిలోమీటరు కొత్త పైప్ లైన్ వేసి నీళ్ల సమస్యను తీర్చిన జిఎంను జెకె కాలనీలోని ప్రతి ఒక్కరు గుర్తుంచుకుంటారన్నారు. అనంతరం జెకె కాలనీ కార్మికుల భార్యలు జి.యంను ఘనంగా శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంల లోచోటి.బీ, సీత, భారతి, సల్మా, అనితా పాల్గొన్నారు.

# ఈ నెల 29న జరిగే దీక్షా దివాస్‌ను వనమా నాయకత్వంలో జయప్రదం చేద్దాం



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కిలారు నాగేశ్వరావు

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని ఆనాడు కెసిఆర్ తెలంగాణను సాధించడం జరిగింది. దీనిని పురస్కరించుకొని ఈ నెల 29న మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సదస్సుకు పాల్వంచ నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కిలారు నాగేశ్వరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం వనమా గృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా వనమా రాఘవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, డిష్ నాయుడు, మల్లెల రవిచంద్ర, దాసరి నాగేశ్వరరావు, కనకాల బాలకృష్ణ, పోలే బోయిన వీర్రాజు, ఏనుగుల శీను, నామా నవీన్, బుక్యా వీరన్న, మహిళా నాయకురాలు సింధు తపస్వి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, పత్తిపాటి శ్రీను, గోపాలకృష్ణ, సమ్మయ్య గౌడ్, బేతంశెట్టి విజయ్, కొంచర్ల రామకృష్ణ (ఆర్కే) వెంగళరావు, పరిటాల సుబ్బారావు కాశి మల్ల ఉదయ్ భాస్కర్, పసునూరి రవి, సేవ్య, శేఖర్, దినేష్, సతీష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కుల సర్వే ఫార్మ్ ఆన్లైన్ విధులు ఉపాధ్యాయులకు వేయరాదు

టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల సర్వే విధులను బాధ్యతాయుతంగా, పట్టుదలతో, కష్టపడి నిర్ణయించిన సమయంలోనే పూర్తి చేసినటువంటి ఉపాధ్యాయులను మరలా ఆ ఫార్మ్ ఆన్లైన్ చేసే విధులలో పాల్గొనాలని చెప్పడం సరైనది కాదని, దానిని విరమించుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ బుధవారం డిమాండ్ చేశారు. ఈ నెల 6వ తేదీ నుండి ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాల విధులకు హాజరై, మధ్యాహ్నం పూట సర్వే విధులు నిర్వహిస్తున్న సందర్భంలో, పాఠశాలలోని ఉపాధ్యాయులు సర్వే విధులలో ఉండడంతో, అనేక పాఠశాలలు ఒక పూట మూతపడడంతో, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలపై తల్లిదండ్రులు అసంతృప్తితో ఉన్నారన్నారు. అసలే ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు తగ్గుతుండడంతో, ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకం అవుతున్న సందర్భంలో, ఈ విధంగా ఉపాధ్యాయులను విద్యాబోధనకు దూరం చేయడం వల్ల, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు వ్యతిరేకత పెరగడం, ప్రభుత్వ పాఠశాలల మనుగడకు మంచిది కాదని, ఫార్మ్ ఆన్లైన్ విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, సంబంధిత అధికారులను కోరారు. సెలవు దినాలలో సర్వే నిర్వహించినందుకు గాను ఎన్యుమరేటర్స్‌కు సిసిఎల్స్ ఇవ్వాలని, సర్వే హానరోరియంను వెంటనే ఇవ్వాలని కోరారు.

# ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు సంపత్ కుమార్ ఎంపిక

కాకర్ల ఉపాధ్యాయుడికి దక్కిన అవకాశం



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** అస్సాం రాష్ట్రం ఐఐటీ గౌహతిలో ఈ నెల 30 నుంచి డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో జరిగే ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో జరిగే టీచర్స్ వర్క్‌షాప్‌కు జూలూరుపాడు మండలం కాకర్ల ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బి.సంపత్ కుమార్ ఎంపిక అయ్యారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా వారి ఆహ్వానాన్ని సంపత్ కుమార్ అందుకున్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఉపాధ్యాయ బోధనలు, మేలకువలు అనే అంశంపై వర్క్‌షాప్‌లో పాల్గొననున్నారు. మన దేశంతో పాటు ఇతర దేశాలకు చెందిన ఉపాధ్యాయులు వర్క్ షాప్ కు హాజరవుతారనిసంపత్ కుమార్ తెలిపారు. ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో జరిగే టీచర్స్ వర్క్‌షాప్‌కు సంపత్‌కుమార్ ఎంపిక పట్ల జిల్లావిద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి, సైన్స్ ఆఫీసర్ ఎస్.చలపతిరాజ, ఏఎంఓ నాగరాజశేఖర్, ఎంఈఓ బి.జంకిలాల్, కాకర్ల హెడ్మాస్టర్ పి.సంజీవరావు, స్కూలు ఉపాధ్యాయ బృందం, జిల్లా సైన్సు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఎంజెపి బాలుర రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): బోనకల్ లోని స్థానిక ఎంజెపి బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ను జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయ్ భాస్కర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట, తరగతి గదులు, రికార్డులను పరిశీలించారు. పాఠశాలలోని వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు నాన్ వెజ్ ఆహారాన్ని అందించడంలో జిల్లా అధికారుల ఆదేశాలనుతప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. విద్యార్థుల ఉత్తమంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలనిసూచించారు. తక్కువ నైపుణ్యం గల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపల్ కు సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, సిబ్బంది ఉన్నారు.

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మంలో ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్ర మాన్ని విజయవంత చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం మండలంలోని రావినూతల గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ సీఎం కేసీఆర్ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆయన త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ త్యాగాలను ప్రతి ఒక్కరికి గుర్తుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుచేబ్రోలు మల్లికార్జునరావు,ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మండల నాయకులు కాకాని శ్రీనివాసరావు,ఇటికాల శ్రీనివాసరావు, బెజవాడ మల్లికార్జున్ కంచర్ల బాబు, యంగల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిడారంబరుడు పోటు ప్రసాద్ అకాల మరణం పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన లో సంతాపం తెలిపారు. ప్రజల సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రాణంపెట్టిన పోటు ప్రసాద్ ఒక ఆదర్శ నాయ కుడిగా గుర్తుండిపోతారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన ఆయన ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారని, ఖమ్మం జిల్లాను చైతన్యవతంగా తీర్చిదిద్దడంలో పోటు ప్రసాద్ కృషి చిరస్మరణీయమని నామ కొనియాడారు.పోటు ప్రసాద్ లాంటి నాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా సంఘాలకు తీరని లోటు అని నామ అభివర్ణించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## టి ఆర్ ఎస్ (డి) ప్రజాసంకల్ప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### -రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ




ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ రక్షణ సమితి ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ మీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా సంకల్ప పాదయాత్ర ముఖ్య ఉద్దేశం నిరుద్యోగ యువతి యువకులను కలవడం, రైతులను, కౌలు రైతులను కలవడం, రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు భరోసా విషయంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే విధంగా ప్రజాసంకల్ప పాదయాత్ర జరుగుతుందనితెలంగాణలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించే విధంగా, అక్రమాలను ప్రశ్నించే విధంగా, 35 లక్షల మంది నిరుద్యోగులకు జరిగిన అవినీతిని ప్రశ్నించే విధంగా, అవ్వ తాతలకు పెన్షన్ సరైన విధానంలో రాకపోయే విధానం గురించి ప్రశ్నించే విధంగా ప్రజాసంకల్ప పాదయాత్ర కొనసాగుతుందన్నారు.ప్రజా సంకల్ప పాదయాత్ర జనవరి 17న ప్రారంభమై ఆగస్టు 17వ తేదీన ముగుస్తుంది. జనవరి 17వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై ఆగస్టు 16వ తేదీన హైదరాబాద్ చిలుకూరి బాలాజీ దేవాలయం వద్ద ముగుస్తుందన్నారు. చెరుకూరి బాలాజీ దేవాలయం వద్ద పూజలు ముగిసిన తర్వాత ఎల్బీనగర్ లో ఆగస్టు 17వ తేదీన భారీ బహిరంగ సభ ఉంటుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలతో ఏర్పడిన తెలంగాణ ఎడారి తెలంగాణగా, బానిస తెలంగాణగా మారిపోయిందని,రైతులకు నిరుద్యోగులకు, అవ్వ తాతలకు న్యాయం జరగలేదు, మహిళలకు న్యాయం జరగలేదన్నారు. సబ్బండ వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ అగ్రవర్ణ పేదలకు తెలంగాణలో న్యాయము జరగక అనేక ఇబ్బందులు పడుతున్నారని,ప్రజా సంకల్ప పాదయాత్రలో భాగంగా 8 నెలల పాటు ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజలను కలుస్తూ, ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ, ప్రజల బాధలను తెలుసుకుంటూ ప్రజాసంకల్ప పాదయాత్ర కొనసాగుతుంది. ప్రజా సంకల్ప పాదయాత్రలో తెలంగాణ ప్రజల కష్ట, నష్టాలను, బాధలను తెలుసుకు ంటూ మేనిఫెస్టో రూపొందించడం జరుగుతుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి , చత్తీస్ గడ్ ఎలక్ట్రిసిటీ ఒప్పందంలో, ప్రభుత్వ ఉద్యోగులు ఇతర దేశాలకు పారిపోయి గ్రీన్ కార్డు తెచ్చుకోవడం, తెలంగాణ సంపద ఆవిరైపోవడం, తెలంగాణ తలసరి ఆదాయం పడిపోవడం, తెలంగాణ మిగులు బడ్జెట్ గా ఉన్న పరిస్థితి నుంచి లోటు బడ్జెట్ , మారిపోవడాన్ని ప్రశ్నిస్తూ ప్రజాసంకల్ప పాదయాత్ర కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తూరు శంకర్, మాలోతు సువర్ణ, మల్లు స్వరూప, భూక్యాశిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామల్లేశ్వర స్వామి వారికి అన్నాభిషేకం









ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా బుధవారం దైవజ్ఞులు, ఆలయ అర్చకులు శ్రీ కాశవరుల నరసిం హమూర్తి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మల్లే శ్వర స్వామి వారికి అన్నాభిషేకం వేద పండితుల నడుమున ఘనంగా నిర్వహిం చారు.ఉదయనే 5 గంటలకు స్వామివారికి అభిషేకము,ప్రత్యేక పూజలునిర్వహించి. స్వామివారిని అలం కరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. 9 గంటలకు దంపతులచే గౌరీ పూజ నిర్వహించి స్వామివారికి అన్నాభిషేకం భక్తులచే నిర్వహి ంచారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.వచ్చిన భక్తులకు శివా లయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దాతలు,భక్తుల సహాయంతో అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పిచ్చిరెడ్డి, మోహన్ రావు మాట్లాడుతూ వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భోజన వసతి కల్పించినట్లు తెలిపా రు. అన్న అభిషేకానికి, అన్న ప్రసాదానికి సహాయం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ యన్నం.పిచ్చిరెడ్డి, పెద్ద మళ్ళ మోహన్ రావు, దాతలు వేజెండ్ల సాయికుమార్,ఎస్బిఐ సిబ్బంది,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,బుంగ పుల్లారావు,వాటర్ ప్లాంట్ శ్రీనివాస్ రెడ్డి, హనుమంతరావు, టెంట్ హౌస్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి,పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు,యన్నం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నీలం రవికుమార్,శీలం ఉమామహేశ్వరి, శీలం ప్రతాపరెడ్డి,అనుమోలు వెంకటకృష్ణారావు,బండారు నరసింహారావు ,వేమిరెడ్డి త్రివేణి,శీలం శ్రీనివాస్ రెడ్డి,శీలం వెంకట్రామిరెడ్డి,వేమిరెడ్డి వెంకటరెడ్డి,శాగం లక్ష్మీ కుమార్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి,ఎదురు కృష్ణారెడ్డి, జంగా గురునాథరెడ్డి, గూడూరు సత్యనారాయణ రెడ్డి, శీలం నాగభూషణ్ రెడ్డి,గాయం రామిరెడ్డి, తలపరెడ్డి రామిరెడ్డి మాజీ సర్పంచ్,దాసరి మోక్షం,బాణాల.శ్రీనివాసరావు, పెద్ద మళ్ళ రాంబాబు, తాళ్లూరి నాగరాజు,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, తల్లపరెడ్డి రామిరెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి,శీలం దుర్గారెడ్డి, శీలం కృష్ణారెడ్డి, బండి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి రామిరెడ్డి, తలపరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గుర్రాల.నాగభూషణ్ రెడ్డి మణికంఠ,గూడూరు నర్సిరెడ్డి కుదుముల నారాయణరెడ్డి, గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం

## - ఆటో వర్కర్స్ యూనియన్ వనసమారాధనలో దయాకర్ రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని గోపాలపురం మామిడితోటలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షుడు సిహెచ్. విప్లవ్ కుమార్ ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాగే కార్మికులకు కూడా తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి, మరో ఇద్దరు జిల్లా మంత్రుల చొరవతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పక్షాన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామకృష్ణ రెడ్డి, ఆటో యూనియన్ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాష, జిల్లా కార్యదర్శి దేవా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు, నగర ఉపాధ్యక్షుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో జరిగిన బి అర్ ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 27 :**
బుధవారం కల్లూరు లో జరిగిన బి అర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశం లో బి అర్ ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ,తెలంగాణ ఆవిర్భావానికి ముందు జరిగిన ఉద్యమంలో కేసీఅర్ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని అన్నారు. భీష్ముని లా పట్టు విడవకుండా ఆమరణ దీక్షను కొనసాగించి ఢిల్లీ మెడలు వంచి 60 ఏండ్ల తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన ధీరుడు, ఉద్యమ వీరుడు కేసీఆర్ అని కొని యాడారు. సకల జనులు తెలంగాణ ఉద్యమంలో ఉన్నప్పటికీ, కేసీఅర్ ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమం చేసిన తీరు ప్రతి సందర్భంలో సమాజానికి తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ప్రజలకు ఇచ్చిన హామిలు నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు గత, ప్రస్తుత ప్రభుత్వ పానలకు ఉన్న వ్యతాసం ఇప్పటికే అర్థం చేసుకున్నారని, రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, రాష్ట్ర సాధనలో కేసీఅర్ స్ఫూర్తి ఆదర్శం అని, రాబోవు రోజుల్లో రాష్ట్రంలో మళ్ళీ కేసీఅర్, కేటిఅర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకోవడం, బలపర్చడం తథ్యం అని అన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29 న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా, ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి కూడ బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్వచ్ఛందంగ పెద్ద సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమా ర్, సీనియర్ నాయకులు డా లక్కినేని రఘు, మాజీ ఎ యం సి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, కల్లూరు, పోచారం సొసైటీ చైర్మన్లు బోబ ్లలు లక్ష్మణరావు, చావా వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబ ోయిన మల్లేశ్వర రావు, నాయకులు దేవరపల్లి భాస్కర్ రావు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఆలీ, మేకల కృష్ణ, బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, కొరకోప్పు ప్రసాద్, మైనార్టీ నాయకులు సయ్యద్ రావుఫ్ , గుర్రం శ్రీనివాసరావు, శరాబు వెంకటేశ్వర రావు, పూసునూరి శ్రీనివాసరావు, సోషల్ మీడియా ప్రతినిధులు శీలంశెట్టి కిరణ్ , ఇర్ఫాన్ , మాజీ ప్రజా ప్రతినిధులు కట్టా, అర్లప్ప కొత్తపల్లి వేంకటేశ్వర్లు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, గొల్లమందల ప్రసాద్, జర్పుల లీలావతి, నందిగం ప్రసాద్, భాణోత్ కృష్ణ, ఖమ్మంపాటి రమేష్ , కువ్వారపు విజయరావు మోదుగు వీరయ్య, పాలడుగు శంకర్ రావు, రామవరపు ప్రసాద్, తదితర నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రల ప్రారంభోత్సవంలో

## పాల్గొని నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ నుండి వేములవాడ వరకు మొదలైన పాదయాత్రల ప్రారంభోత్సవంలో పాల్గొని నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని మరియు తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ పాదయాత్ర గురువారం వేములవాడ చేరుకుని అక్కడ ముగిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసారయ్య , తెలంగాణ ఉద్యమకారులు రవీంద్ర చౌహన్ , శ్రీనివాస్ నాయక్ , మోదుగు ఆశీర్వాదం , బచ్చు రమణ , రెడ్డెబోయిన వర లక్ష్మి ఉమ్మడి ఖమ్మం డిస్ట్రిక్ట్ ఉమెన్ చైర్మన్ , గాలి రాము గౌడ్ , ఎల్లన్న గౌడ్ , ఎస్.కె యాకోబు , సుందర్రావు , చక్రధర్రావు , కామని అనంత లక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పద్మ , మరీ , యక లక్ష్మి , షేక్ యాకుబ్ , గాలి రాము , అంకాలు చక్రధర్ రావు , చాగంటి ప్రసాద్ , ఇనుప సుంధారావు , నారపొంగు వెంకటి , నారాపొగు సైధులు , లంజాపల్లి బాబు , కోప్పుల ముని , రచమళ్ళ ఉమాయాదవ్ , ఆకారపు కృష్ణ వేణి , గద్దె వెంకటరమయ్య , అమీన్ తదితరులు పాల్గొన్నారు .

# తెలుగుదేశం సీనియర్ నేత రాయపూడి జైకర్ మృతి





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాయపూడి జైకర్(69) అనారోగ్యంతో మంగళవారం రాత్రి పొద్దుపోయాక కన్నుమూశారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడైన జైకర్ తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగారు అన్న ఎన్టీఆర్ పై అభిమానంతో ఆయన పిలుపునందుకొని పార్టీలో చేరిన ఆయన పార్టీ పరంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు జిల్లా కార్యదర్శి ఖమ్మం నగర ఉపాధ్యక్ష పదవిని చేపట్టారు. రెండు దపాలు ఖమ్మం కమాన్ బజార్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా పనిచేశారు జైకర్ భౌతిక కాయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ యువనేత తుమ్మల యుగంధర్‌సందర్శించి నివాళులర్పించారు. మృతి వార్త తెలిసిన వెంటనే ఖమ్మం శ్రీనివాస నగర్ లోని ఆయన గృహానికి చేరుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం మధిర మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరావు మాజీ శాసనమండలి సభ్యుడు బాలసాని లక్ష్మీనారాయణ వివిధ పార్టీల నాయకులు మంకెన రమేష్ బిక్కసాని దామోదర్ మైనార్టీ నాయకులు షేక్ తాజుద్దీన్ కోసురి రమేష్ గౌడ్, మంజీర్లపాటి హనుమంతరెడ్డి తేలుకుంట శ్రీనివాసరావు కొండ బాల కరుణాకర్ మందడపు సుధాకర్ సూత్రాల శ్రీనివాస్ జలగం రామకృష్ణ నాగార్జునపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం రాక



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనకు రాను న్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అందుకు అను గుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తుంది. పాత కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తి స్థాయి వసతులు లేమితో ఇబ్బంది పడుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం నగర శివారు వైయస్సార్ నగర్ సమీపంలో రఘునాధపాలెం మండలం పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం స్థలం సేకరించారు. అక్కడ కొన్ని నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కళాశాల శంకుస్థాపన కోసం డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకొచ్చేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరావు ప్రయత్నాలు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారుల సిబ్బంది సీఎం రాక కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 27)ఎస్సీ వర్గీకరణతో మాల లకు అన్యాయం జర ిగుతుందని మాలమహానాడు అధ్యక్షులు సోమందుల రాములు, నాయకులు మైప నర్సయ్య, బోగిళ్ల వెంక టేశ్వర్లు అన్నారు. బుధవారం కారేపల్లిలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక ంగా హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహిస్తున్న మాలల సింహగర్జన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాలల జీవనమరణ సమస్య అని దీనికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈకా ర్యక్రమంలో నాయకులు పొక్కిలి యుగంధర్,మైప పీరయ్య, బిందె రమేష్, సోమందుల నాగరాజు, సోమందుల వెంకటేశ్వర్లు,పిట్టల నాగరాజు,చెవుల చందు,సోమందుల బాలకృష్ణ పాల్గొన్నారు.

# టెలి కమ్యూనికేషన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు భట్టు నాగేశ్వరరావు

## -నియామక పత్రం అందజేసిన భారత సమాచార మంత్రిత్వ శాఖ

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, కామేపల్లి మండలం గరిడేపల్లి వాసి, మేడ్చల్ జిల్లా క్రియాశీలక సభ్యత్వ ఇన్చార్జి భట్టు నాగేశ్వరరావు టెలి కమ్యూనికేషన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావుకు చీఫ్ జనరల్ మేనేజర్ గంట రత్న కుమార్ అభినందనలు తెలియజేశారు. పదవి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి అమర్సింగ్ తిలవత్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఏ.ఐ.బి.ఎస్.ఎస్ లో భారతీయ జనతా పార్టీలో విశేషమైన సమాజసేవ చేసిన నాగేశ్వరావు సేవలను పార్టీ గుర్తించినందుకు అభినందనలు తెలియజేశారు. ఏఐబిఎస్ఎస్ జాతీయ కోశాధికారి వెంకన్న మాట్లాడుతూ ఎంపీ ఈటెల



రాజేందర్ కి గిరిజన సమాజం పట్ల వారికి ఉన్న ప్రేమ అనురాగాలు మాటల్లో చెప్పలేనిదని అన్నారు.వారికి బంజారా సమాజం తరపున కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బట్టు రాంజీ నాయక్, శంకర్ నాయక్,రమేష్ నాయక్, సైదా నాయక్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతుగా పి.డి.ఎస్.యు ఆద్వర్యంలో ఛలో లగచర్ల

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

లగచర్ల రైతులకు మద్దతుగా నేడు పి.డి.ఎస్ . యు ఆద్వర్యంలోఛలో లగచర్ల కార్యక్రమం చేపట్టనున్నట్లు పి.డి. ఎస్.యు జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ తెలిపారు.లెనిన్ నగర్ లోని సిపి ఐ.(ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి.డి.ఎడ్.యు ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ,గత కొన్ని రోజులుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లగచర్లలో పోలీస్ బలగాలను మోహరించి గిరిజన రైతులను అరెస్టు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారు. కలెక్టర్ పై దాడి చేశారని నెపంతో లగచర్ల గ్రామ రైతులను నిర్బంధించారని, రేవంత్ రెడ్డి అల్లుడు కోసం ఫార్మసిటీ నిర్మాణానికి రైతులు భూములను ఇవ్వడానికి నిరాకరించడంతో వారిపై తప్పుడు కేసులు పెడుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారు.కేవలం రేవంత్ రెడ్డి కుటుంబ కోసం ఆస్తులు కూడా పెట్టే పనే తప్ప నిరుపేదలకు ఎటువంటి ఉపయోగం లేదని ఇది ఫార్మసిటీ కాదని రేవంత్ రెడ్డి డ్రీమ్ సిటీ అని , ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన రైతులు పై దాడులను నిలుపుదల చేసి అరెస్టు చేసిన రైతులను విడుదల




చేయాలలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటలతోపాటు ఏడవ గ్యారెంటీ అయినా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని. లగచర్ల గ్రామ రైతులు దగ్గర నుంచి ఫాక్ట్స్ తెలుసుకోవడానికి పి.డి.ఎస్.యు బృందం నేడు లగచర్ల గ్రామాన్ని సందర్శించబోతుందని రైతులకు మద్దతుగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సాగర్ , గోపి, భాను, రవి, గాంధీ తదితరులు పాల్గొన్నారు...

# క్రిస్టమస్ పండుగ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానం

## -జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



క్రిస్మస్ పండుగ సందర్భంగా జరపబోయే క్రిస్మస్ సంబరాలలో భాగంగా వివిధ రంగాలైన సామజిక రంగం, విద్యా రంగం, వైద్య రంగం, సాహిత్యం, కళా రంగం, మరియు క్రీడ రంగాలలో ఉత్తమ సేవ ,ప్రతిభ కనబరిచిన ప్రతిభ వంతులైన క్రైస్తవ వ్యక్తులను సంస్థలను తెలంగాణా ప్రభుత్వం సత్కరిస్తుందని,ఇందు కొరకు తెలంగాణా రాష్ట్ర (మైనారిటీ) ఫైనాన్సు కార్పొరేషన్ పైన తెలిపిన రంగాల్లో 10 సంవత్సరాలకు పైబడి ఉత్తమ సేవ ,ప్రతిభ కనబరిచిన వ్యక్తులు , 30 సంవత్సరాలకు పైబడి సామజిక, విద్యా, వైద్య రంగాలలో ఉత్తమ సేవ, ప్రతిభ కనబరిచిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తుందని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు. నామినేషన్ పారాలు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కార్యాలయం, %ూ%-29, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) నందు వ్యక్తిగతంగా గాని లేదా %ఒఒఓ.ఎఎఎ.ఒఒ% వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొని గాని పొందవచ్చునని,పూర్తి చేసిన నామినేషన్లను జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కార్యాలయం. ఎస్-29, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి), ఖమ్మం లో తేది. 06.12.2024, సాయంత్రం 5. 00 గంటల లోపు పంపవచ్చునని తెలిపారు.ఇతర వివరములకు దరఖాస్తులకు నేరుగా జిల్లా కార్యాలయం,08742-231768,రాష్ట్ర కార్యాలయం,040-23391067,జిల్లా మైనారిటీస్ సంక్షేమశాఖ అధికారి ఖమ్మం సంప్రదించ వచ్చునని తెలిపారు.

# కమ్యూనికేషన్స్ స్కిల్స్ పై బీటెక్ విద్యార్థులకు అవగాహన

## -ప్రముఖ ఆంగ్ల నిపుణులు కేవీ నారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





ఖమ్మం రూరల్ మండలం లోని తెల్దారుపల్లి సమీపంలో ఉన్న జేఎన్టీయూ పాలేరు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బీటెక్ విద్యార్థులకు కె వి స్పోకెన్ ఇంగ్లీష్ నిర్వాహకులు, ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ నిపుణులు కె.వి నారాయణ ఆంగ్ల భాష నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ సాధనలో ఆంగ్లభాష నైపుణ్యాలు లేకపోతే ఏ ఉద్యోగం సాధించలేమని, ముఖ్యంగా కార్పొరేట్ మరియు సాఫ్ట్ వేర్ రంగాలలో ఆంగ్లభాష నైపుణ్యాలకు విపరీతమైన డిమాండ్ ఉందని పేర్కొన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగంలో నిర్వహించే ఇంటర్వ్యూ లలో ఆంగ్ల భాష నైపుణ్యాలు ఉంటే చాలా సులువుగా ఉద్యోగాన్ని సాధించవచ్చునన్నారు. పక్కా ప్రణాళికతో రోజు ఒక గంట సాధన చేస్తే మూడు నెలల్లో ఆంగ్ల భాషలో ప్రావీణ్యం పొందవచ్చునన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఆంగ్ల భాష నైపుణ్యాలకు సంబంధించి విలువైన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. పి రమేష్, సీనియర్ అధ్యాపకులు డా. సైదులునాయక్, బ్రహ్మం, రాజ్యలక్ష్మి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎంజెపి బాలుర రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



బోనకల్ లోని స్థానిక ఎంజెపి బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయ్ భాస్కర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట, తరగతి గదులు, రికార్డులను పరిశీలించారు. పాఠశాలలోని వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు నాన్ వెజ్ ఆహారాన్ని అందించడంలో జిల్లా అధికారుల ఆదేశాలనుతప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. విద్యార్థుల ఉత్తమంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలనిసూచించారు. తక్కువ నైపుణ్యం గల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపల్ కు సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, సిబ్బంది ఉన్నారు.

# స్థలం వివాదంలో..... అంత్యక్రియలు అడ్డగింత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థలం విషయంలో బంధువుల మధ్య వివాదం అంత్యక్రియలను అడ్డుకున్నారు .దీంతో ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది.వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి లో బుధవారం మారగాని కోటమ్మ (60) అనే వృద్ధురాలి మృతి చెందింది. కాగా మృతదేహం ను ఓ స్థలంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.విషయం తెలుసుకుని వారి బంధువులు ఘటనా స్థలం కు చేరుకున్నారు.అప్పటికే బంధువులు ఆ స్థలంలో ఉన్న రాళ్లను తొలగించి అంత్యకియలకు నిమగ్నమయ్యారు.దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది.అంత్యక్రియలను అడ్డుకున్నారు.స్థలం మాదంటే... మాదని రెండు వర్గాలు వారు పటుబటారు.చివరకు పోలీస్ స్టేషన్ కు ఇరు వర్గాలు చేరుకుని హల్చల్ చేశారు.పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలతో చర్చించి స్థలం వివాదం తర్వాత తీసుకోవచ్చు...ఆ ప్రాంతంలో దేవాలయం ఉన్నందున అంత్యక్రియలు చేయవద్దని సూచించారు. పోలీసుల సూచనలతో అంత్యక్రియలు సాయంత్రం స్మశాన వాటికలో చేయించారు.

# ఉద్యమకారుల పాదయాత్ర

## -సూర్యాపేట జిల్లా నుంచి భద్రాచలం వరకు

## -జిల్లా సరిహద్దులో ఘన స్వాగతం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని చేపట్టిన పాదయాత్ర ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించింది. ఈ నెల 24 న సూర్యాపేట జిల్లా నుంచి ప్రారంభమైన పాదయాత్ర బుధవారం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం లోని ప్రవేశించింది.జిల్లా సరిహద్దు వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. భద్రాచలం వరకు పాదయాత్ర నిర్వహించి రాములోరి వద్దకు చేరి వినతి పత్రం అందించనున్నారు.ఈ సందర్భంగా పాదయాత్ర బృందం ప్రతినిధి ఎస్. అంజిరెడ్డి మాట్లాడుతూ...ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్ చేశారు.ప్రతీ ఉద్యమ కారునికి 250 గజాల స్థలం ఇస్తూ ఇంటిని నిర్మించాలని కోరారు. ఉద్యమకారులకు సముచిత రీతిలో పించను అందించాలని డిమాండ్.

# గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయి క్రీడాకారులు ఎదగాలి

-"స్వామి"నారాయణ గురుకుల్ లో విలువలతో కూడిన విద్య
-సంస్కృతి సాంప్రదాయం విలువలకు పెద్దపీట
-ఖమ్మంలో స్వామినారాయణ్ గురుకులం ఏర్పాటు
-క్రీడలతో మానసిక ఉల్లాసం ,ఆరోగ్యం
-ఆటలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి
-గురుకుల ద్వారా సమగ్ర విద్య
-ఇంటిగ్రేటెడ్ గురుకులాలతో ప్రపంచ స్థాయి విద్య
-2024 ఒలింపిక్స్ సభలో మంత్రి "తుమ్మల"










ఖమ్మం (సూర్య బ్యూరో):
గురుకులాల విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మోనాబాద్, చేవెళ్ల రోడ్డులోని శ్రీ స్వామి నారాయణ గురుకులంలో నిర్వహించిన "గురుకుల ఒలింపిక్స్ – 2024" క్రీడా వేడుకలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వామి నారాయణ ట్రస్టు ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా గురుకులాలు నిర్వహిస్తుందన్నారు. శ్రీ స్వామి నారాయణ ట్రస్ట్ దేశానికి ప్రపంచానికి విలువలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలిపారు. మానవాళికి దేశానికి తగినంత సేవ చేసే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. దేశ సౌభాగ్యం, భారతదేశం సాంప్రదాయాన్ని విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. ఖమ్మంలో ఇలాంటి విద్యాలయం ఉండాలని స్వామీజీని ఏర్పాటు చేయమని ప్రార్థించామని ఖమ్మంలో కూడా ఈ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం విద్యార్థులు చాలా మంది ఇక్కడ చదువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విద్యాలయం నుంచి వెళ్లే ప్రతి పౌరుడు తలెత్తుకొని భారతావని యొక్క సంస్కృతి సాంప్రదాయాలను చాటాలన్నారు. తెలంగాణ విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలో సత్తా చాటాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభ పాటవాలను చాటి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువులతోపాటు క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో ఒలంపిక్స్ కు ఆతిథ్యమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక,మానసిక అభివృద్ధికి దోహద పడతాయన్నారు. శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని, సామాజిక సంబంధాలు బలపడతాయని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఆటలతో మనసుకు ఆనందాన్ని ఇస్తాయని, శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. క్రీడలు ధైర్యాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వివరించారు.సామరస్యం, సహకారం, స్నేహం వంటి విలువలను పెంపొందిస్తాయని వీటికి తోడు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల ద్వారా సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పోరేట్ విద్యకుదీటుగా నూతన ఆధునిక సాంకేతిక పద్ధతులలో విద్యను అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల వివరించారు. నూతనంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటుతో ప్రపంచస్థాయి విద్యా విధానాన్ని అమలుకు పూనుకున్నట్లు పేర్కొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

-కార్పొరేటర్ కమర్తపు మురళి.



ఖమ్మం (సూర్య బ్యూరో):
స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10,000 రూపాయలు విలువ చేసే క్రికెట్ కిట్ ( క్రీడా సామాగ్రి ) ను కళాశాలకు వితరణగా 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి బుధవారం అందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమర్తపు మురళి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయి అని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు నేడు ప్రపంచవ్యాప్తంగా రాణిస్తూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఈ శాంతి నగర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తులో ఐపీఎల్ క్రీడాకారుల స్థాయిలో ఎదిగే విధంగా ప్రాక్టీస్ చేయడానికి అవసరమైన కోచ్ లను కూడా ఏర్పాటు చేస్తాను అని తెలిపారు. ఈ కిట్ ద్వారా విద్యార్థుల క్రీడా నైపుణ్యం వెలికి తీయడానికి అధ్యాపకులు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఆడపిల్లలు కూడా క్రీడలలో పాల్గొని రాణించాలని , కళాశాలకు ఏ అవసరం వచ్చినా తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ గ్రామాలలోని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ అంతర్జాతీయ సాయికి ఎదుగుతున్నారని తెలిపారు. కళాశాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు కమర్తపు మురళికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో నేషనల్ కరాటే టోర్నమెంట్లో మొదటి బహుమతి సాధించిన కళాశాల విద్యార్థి ఎస్ కె ఖదీర్ పాషాను , జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ ,ద్వితీయ బహుమతి సాధించిన వి సింధు, ఎల్ సంజనలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో డైట్ సప్లై కొరకు టెండర్ లు దాఖలు చేయాలి....

– ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్
-డిసెంబర్ 9లోగా టెండర్ ఫారాలు దాఖలు చేయాలి

ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం నందు రెండు సంవత్సరాల పాటు ఇన్ పేషెంట్, డ్యూటీ డాక్టర్స్, థెరప్టిక్ పేషెంట్లకు అవసరమగు భోజన వసతి (డైట్ సప్లై) చేయుటకు టెండర్లు కోరుతున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత గల ఏజెన్సీలు టెండర్ ఫారం కొరకు పదివేల రూపాయల విలువగల డిమాండ్ డ్రాఫ్ట్ ను మెడికల్ సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఖమ్మం పేరునా తీసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఖమ్మం కార్యాలయం నుండి డిసెంబర్ 6 వరకు టెండర్ ఫారం పొంది, డిసెంబర్ 9లోగా సమర్పించాలని సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గారి మృతిపట్ల పువ్వాడ తీవ్ర దిగ్భ్రాంతి



ఖమ్మం (సూర్య బ్యూరో):
సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.వారి మృతి జిల్లాలోని ఉద్యమానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ గారు తన కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని అజయ్ గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.







ఈనాడు – ఈటీవీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి